నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టండి : జీడబ్ల్యుఎంసీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్లలోని లోతట్టు ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో ఆ ప్రాంతాలు జలమయంకాకుండా ఉండడానికి చేపట్టాల్సిన చర్యల గురించి ఖచ్చితమైన అవగాహన ఉండాలని, నీరు సాఫీగా వెళ్ళ డానికి వీలుగా 2-3 రోజుల్లో కచ్చాకాలువలు తవ్వించాలని అందుకు సంబంధించి అక్షాంశాల రేఖాంశాల వారిగా జీపీఎస్ తో సమన్వయం చేసిన ఫోటోలను పంపించాలన్నారు. పరిస్థితుల మేరకు పైప్ లైన్ లు అడ్డుగా ఉన్న డ్రైనేజీ లలో మ్యానువల్ గా శుభ్రం చేయించాలని గతంలో ఆర్అండ్‌బి వారు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో సమాంతరంగా కాకుండా ఎక్కువ, తక్కువ విస్తీర్ణంతో డ్రైనేజీ లు నిర్మించారని అలాంటి ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని అధికారులు తెలియజేయగా ఎప్పటికపుడు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా టిఎఫ్ఐడిసి కింద ప్రతిపాదనలు పంపడం జరిగిందని త్వరలో ఆయా సమ స్య కు పరిష్కారం లభించనుందన్నారు. 57, 58, 59 డివిజన్ లలో ముంపు నివారణ పై ప్రత్యేక దష్టి సారించాలని వరంగల్ కృష్ణ కాలనీ ప్రాంతంలో నీరు నిలిస్తే వెంటనే తొలగింపు చర్యలు చేపట్టా లని అన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ముఖ్యఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఈఈ లు రాజ య్య, శ్రీనివాస్, సానిటరీ సూపర్వై జర్లు సాంబయ్య, భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా పెరిగిన కాంగ్రెస్ మెజార్టీ



నియోజకవర్గం	కాంగ్రెస్ పార్టీ ఎంపి మెజార్టీ	కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మెజార్టీ	వ్యత్యాసం
1. స్టేషన్‌ఘన్‌పూర్	54,425	7,779 బీఆర్ఎస్	54,425
2. పాలకుర్తి	39,415	47,634	-8,219
3. పరకాల	31,559	7,941	23,618
4. వరంగల్ పశ్చిమ	2,789	15,331	-12,542
5. వరంగల్ తూర్పు	7,954బిజెపి	15,652	-23,606
6. వర్ధన్నపేట	36,811	17,927	18,884
7. భూపాలపల్లి	39,832	52,699	-12,867
మొత్తం	2,20,331	1,57,184	

నియోజకవర్గం	కాంగ్రెస్ పార్టీ ఎంపి మెజార్టీ	కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మెజార్టీ	వ్యత్యాసం
1. డోర్నకల్	45,013	53,131	-8,118
2. మహ-బాద్	49,883	50,171	-288
3. ములుగు	53,233	33,700	19,533
4. నర్సంపేట	55,111	18,889	36,222

• చతికిలపడ్డ బీఆర్ఎస్... పెరిగిన మెజార్టీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికలు, తాజా పార్లమెంటు ఎన్నికలలో వచ్చిన కాంగ్రెస్ మెజార్టీలను పరిశీలిస్తే ఏ నియోజకవర్గంలో మెజార్టీ తగ్గింది ? ఎక్కడ పెరిగింది ? దీంతో పార్టీ ఏయే నియోజకవర్గాల్లో ఎలాంటి పరిస్థితిలో వుందో ఇట్టే అర్థమవుతుంది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేవలం స్టేషన్‌ఘన్‌పూర్‌లోనే గెలిచింది. ఈ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధికంగా 54 వేల 425 ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ బిఆర్ఎస్ నుండి 'కడియం' గెలిచి కాంగ్రెస్‌లో చేరినా భారీ మెజార్టీ సాధించడం గమనార్హం. అసెంబ్లీలో 'కడియం' కేవలం 7,779 ఓట్ల మెజార్టీతోనే గెలవడం గమనార్హం. ఇదిలావుంటే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ 15 వేల 562 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినా, పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్‌పై బిజెపి 7954 మెజార్టీ సాధించడం మంత్రి సురేఖకు ఇబ్బందికరంగా పరిణమించింది. గ్రేటర్ వరంగల్ నగరంలో కొంత బిజెపి ప్రభావం వుంటుందని భావించినా, వరంగల్ తూర్పులో కాంగ్రెస్‌పై బిజెపి మెజార్టీ సాధించడం కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బే.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నుండి గెలిచిన 6గురు ఎమ్మెల్యేలకు వచ్చిన మొత్తం మెజార్టీ 1 లక్షా 57 వేల 184 ఓట్లు కాగా, తాజాగా జరిగిన పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు 2లక్షల 20వేల 339 ఓట్ల మెజార్టీ వచ్చింది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ, తాజాగా పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన మెజార్టీతో పోల్చితే పలు నియోజకవర్గాల్లో మెజార్టీతగ్గగా, మరికొన్ని నియోజకవర్గాల్లో మెజార్టీ పెరిగింది.మొత్తంగా కాంగ్రెస్ ఎంపి అభ్యర్థికి భారీ మెజార్టీ మాత్రం దక్కింది.

'స్టేషన్'లో భారీ మెజార్టీ

అసెంబ్లీ ఎన్నికల్లో ఈపార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన కడియం శ్రీహరి 7,779 ఓట్ల మెజార్టీతో గెలిచారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొండా సురేఖ 15 వేల 652 ఓట్ల మెజార్టీతో గెలిచినా, ఈ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల్లో 7,954 ఓట్ల మెజార్టీని బిజెపి సాధించడం గమనార్హం. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన కడియం శ్రీహరి 7,779 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఫలితాల అనంతరం 'కడియం' తన కూతురు కావ్యతోసహా కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఇదే నియోజకవర్గం నుండి 54 వేల 425 ఓట్ల భారీ మెజార్టీ లభించడం గమనార్హం. కావ్య తండ్రి శ్రీహరికి ఇక్కడ 7,779 ఓట్ల మెజార్టీ రాగా, కావ్యకు భారీ మెజార్టీ దక్కింది. పాలకుర్తి నియోజకవర్గంలో

'నాయిని' కఠోర శ్రమ

పార్లమెంటు ఎన్నికల్లో నగర ప్రాంతాల్లో బిజెపికి అనుకూల వాతావరణం వుంటుందని వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో బిజెపి లీడ్‌లో వుంటుందని అందరూ భావించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తీవ్రంగా కృషి చేసి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ సాధించే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు 2,789 ఓట్ల మెజార్టీని మాత్రమే తీసుకురాగలిగారు. తనఎన్నికల్లో తన కుటుంబ సభ్యులు భార్య, కుమార్తె, అల్లుడు ఎలాగైతే ప్రచారంచేశారో, పార్లమెంటు ఎన్నికల్లోనూ 'నాయిని' తీవ్రంగా శ్రమించారు.

'తూర్పు'లో 'కొండా'కు పరేషాన్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ 15 వేల 652 ఓట్లతో బిజెపిపై విజయం సాధించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో 'తూర్పు'లో కాంగ్రెస్‌కు మెజార్టీ ఇవ్వలేకపోయారు. ఇక్కడ బిజెపి 7,954 ఓట్ల మెజార్టీని సాధించడం గమనార్హం. 'కొండా' ఒకవైపు మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తూ 'తూర్పు'లో ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికలయ్యాక మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక నియోజకవర్గంలో అందుబాటులో వుండకపోవడం ఇటు క్యాడర్‌లో, అటు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఈ క్రమంలోనే బిజెపి బలపడడం కనిపిస్తుంది.

మెజార్టీనివ్వడంలో కెఆర్ సక్సెస్

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు భారీ మెజార్టీని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇవ్వగలిగారు. ఎమ్మెల్యేగా నాగరాజు 17 వేల 927 ఓట్లతో గెలవగా, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు ఇక్కడ 36 వేల 811 ఓట్ల మెజార్టీ వచ్చింది. అంటే ఎమ్మెల్యే నాగరాజు కంటే అదనంగా 18 వేల 884 ఆధిక్యత అదనంగా దక్కింది. వర్ధన్నపేట నియోజకవర్గానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇన్‌ఛార్జిగా వ్యవహరించినా ఎమ్మెల్యే నాగరాజు సీరియస్‌గా ప్రచారం చేసి భారీ మెజార్టీ తీసుకురాగలిగారు.

పాలకుర్తిలో 'మామిడాల' సూపర్‌హిట్

పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి 47 వేల 634 ఓట్ల మెజార్టీతో గెలవగా, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు 39 వేల 415 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికల మెజార్టీతో పోల్చితే 8 వేల 219 ఓట్లు తగ్గినా, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గం కావడంతో ఆయన్ను ఎదుర్కొని భారీ మెజార్టీని తీసుకురాగలిగారు. బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, కడియం కావ్యను లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగత విమర్శలు చేస్తూ 'ఎర్రబెల్లి' ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ మెజార్టీని తగ్గించలేకపోయారు.

పరకాలలో భారీ మెజార్టీ ఇచ్చిన 'రేవూరి'

పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కేవలం 7 వేల 941 ఓట్ల మెజార్టీతోనే గెలిచినా, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తూనే ఇక్కడ పార్లమెంటు ఎన్నికల్లో 31 వేల 559 ఓట్ల భారీ మెజార్టీని సాధించారు. 'రేవూరి' తన మెజార్టీ కంటే ఇక్కడ 23 వేల 618 ఓట్ల భారీ మెజార్టీని తీసుకువచ్చి తన సత్తా చాటారు. ఈ నియోజకవర్గంలో బిజెపి బలంగా వుంటుందని, బిజెపికి లీడ్ వస్తుందని ప్రచారం జరిగిన 'రేవూరి' తనదైన శైలిలో ప్రచారం చేసి సఫలీకృతులయ్యారు.

భూపాలపల్లిలోనూ భారీ మెజార్టీ

భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు 52 వేల 699 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ పార్లమెంటు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గండ్ర సత్యనారాయణరావు 39 వేల 832 ఓట్ల భారీ మెజార్టీ తీసుకురాగలిగారు. అసెంబ్లీకి, పార్లమెంటుకు 12 వేల 867 ఓట్ల మెజార్టీ తగ్గినా, 39 వేల ఓట్ల మెజార్టీ రావడం ఆషామాషీ కాదు.

మహబూబాబాద్ ఎంపీ పరిధిలో...

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, నర్సంపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చింది. ములుగు, నర్సంపేట నియోజకవర్గాల్లో అసెంబ్లీ కంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తగ్గింది. ములుగులో 53 వేలు, నర్సంపేటలో 55 వేల భారీ మెజార్టీ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు దక్కింది. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో స్వల్పంగా మెజార్టీ తగ్గినా, భారీ మెజార్టీని సాధించడంలో ఎమ్మెల్యేలు సక్సెస్ అయ్యారు.

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అసెంబ్లీ, పార్లమెంటు మెజార్టీల వివరాలు ....

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాల్లో గత అసెంబ్లీ ఎన్నికల మెజార్టీ కంటే స్వల్పంగా మెజార్టీ తగ్గగా మరో రెండు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల కంటే భారీ మెజార్టీ వచ్చింది.

ములుగులో మంత్రి సీతక్క సక్సెస్

మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలో సీతక్కకు కేవలం 33 వేల 700 మెజార్టీ రాగా, పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు ఇక్కడ 53 వేల 233 ఓట్ల భారీమెజార్టీ వచ్చింది. మంత్రి సీతక్కకంటే బలరాంనాయక్‌కు 19 వేల 533 ఓట్ల మెజార్టీ అదనంగా పెరిగింది. మంత్రి సీతక్క ఒకవైపు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తూనే ములుగు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించి తన కంటే పార్లమెంటు అభ్యర్థి బలరాంనాయక్‌కు భారీ మెజార్టీని సాధించి పెట్టింది.

భారీ మెజార్టీనిచ్చిన 'దొంతి'

నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి 18 వేల 889 ఓట్ల మెజార్టీ రాగా, పార్లమెంటు ఎన్నికల్లో బలరాంనాయక్‌కు 55 వేల 111 ఓట్ల మెజార్టీ వచ్చింది. అంటే నర్సంపేట నియోజకవర్గంలో అసెంబ్లీ కంటే పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థికి 36 వేల 222 ఓట్ల భారీ మెజార్టీ దక్కింది. డోర్నకల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు 53 వేల 131 ఓట్ల మెజార్టీ రాగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు 45 వేల 13 ఓట్ల మెజార్టీ వచ్చింది. సుమారు 8 వేల 118 ఓట్ల మెజార్టీ ఇక్కడ తగ్గింది.

మహబూబాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు 50 వేల 171 ఓట్ల మెజార్టీ రాగా, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు 49 వేల 883 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికల మెజార్టీతో పోల్చితే 288 ఓట్ల స్వల్ప మెజార్టీ తగ్గింది.

జనగామలో బీఆర్ఎస్ గల్లంతు..

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని జనగామ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిపై బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 15వేల 783 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఉమ్మడి వరంగల్ పరిధిలోని జనగామ అసెంబ్లీ నియోజకవర్గం వుంటుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 15 వేల 783 ఓట్ల మెజార్టీతో సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై గెలిచారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి 39వేల749 ఓట్ల భారీమెజార్టీ దక్కింది. ఇక్కడ అసెంబ్లీలో బిఆర్ఎస్ మెజార్టీని అధిగమించి కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడం గమనార్హం.

అసెంబ్లీలో బీఆర్ఎస్ మెజార్టీని అధిగమించి మరో 23 వేల ఓట్ల ఆధిక్యతను కాంగ్రెస్ సాధించింది.


సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంపి కడియం కావ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వరంగల్ లోక్‌సభ సభ్యురాలిగా విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఉదయం హైద్రాబాద్‌లోని సీఎం నివాస గృహంలో సీఎంను కలిసి పుష్పగుచ్ఛమందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎంపిగా భారీ మెజార్టీతో గెలిచిన కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు. కడియం కావ్యతో పాటు మంత్రి కొండా సురేఖ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల, వర్ధన్నపేట, భూపాలపల్లి, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్‌రెడ్డి, మామిడాల యశస్వినీరెడ్డి, మేయర్ గుండు సుధారాణి, టిజిఎస్ఎఫ్‌సి ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఝాన్సీరెడ్డి, ఇనుగాల వెంకట్రాంరెడ్డి, డిసిసిబి ఛైర్మన్‌మార్నేని రవీందర్‌రావు తదితరులున్నారు.

చిత్రలేఖనంలో సిద్ధార్థకు ద్వితీయ బహుమతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 3న వరంగల్‌లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల మట్టెవాడలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, వరంగల్ జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో మండల పరిధిలోని జడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి పదవ తరగతి విద్యార్థి సిహెచ్.సిద్ధార్థ పాల్గొని జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ చేతుల మీదుగా షీల్డ్ , ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. పాఠశాల బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు గజవెల్లి సుందర్ గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. అనంతరం జిల్లా ద్వితీయ బహుమతి పొందిన సిద్ధార్థ , గైడ్ టీచర్ సుందర్ ను తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం తేజావత్ జయతో, ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, కె.ఉదయ్ కుమార్, వేముల మమత, సిహెచ్ మాధవి, కె. మాధవి, టి.మురళి, కె.మోహన్‌రావు, ఓ.కృష్ణ, పిఈటి రవీందర్, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న భవనాలను వెంటనే గుర్తించండి



నవతెలంగాణ-వరంగల్

నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రమాదకరంగా ఉన్న భవనాలను వెంటనే గుర్తించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాల యంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహిం చుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే క్రమంలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలు కూలి ప్రాణ, ఆస్తినష్టం సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తుగా చర్యలు చేపట్టి నోటీసులు అందజే యడం తో పాటు ప్రమాదాన్ని సూచించేలా స్టిక్కర్లు అతికించాలని ఇప్పటి వరకు ఎన్ని నిర్మాణాలు గుర్తించి నోటీసులు అందజేశారో సమగ్ర సమాచా రాన్ని అందజేయాలని కమీషనర్ ఆదేశించారు.

నగర వ్యాప్తంగా ఉన్న అపార్ట్మెంట్ వాసులు జూన్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు సెల్లార్ లలో విద్యుత్ మీటర్లు కరెంట్ సంబంధిత ఉపకరణాలు ఉండ కుండా చూసుకోవాలని ప్రభుత్వం.ఆదేశాలు జారీ చేయడం జరిగిందని నగర వ్యాప్తంగా 178 చెరు వులు గుర్తించడం జరిగిందని ఇరిగేషన్ వారి సహకారంతో హద్దులు గుర్తించాలని 6 చెరువులకు సంబంధించిన అంశాలు కోర్టు కేసుల్లో ఉన్నందున అందుకు సంబందించిన సమాచారం తో సిద్ధం గా ఉండాలని ఎలాంటి హద్దు సమస్యలు లేని చెరువు గట్టు ప్రాంతాలు శానిటేషన్ వారి సహకారం తో శుభ్రంగా ఉండేలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ పకడ్బంధీగా నిర్వహించాలి



- జిల్లాలో 17 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షకు హాజరు కానున్న 9168 మంది అభ్యర్థులు
- గంటన్నర ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఈనెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను అధికారులు పక్కడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం వడ్డే పల్లి లోని ప్రభుత్వ పింగళి మహిళా డిగ్రీ కళాశాల లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ అభ్యర్థుల భవిష్యత్తు దష్ట్యా చిన్న త ప్పుకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సూపరిండెంట్లు, అబ్జర్వ ర్లు టీజీపీఎస్సీ నిబంధన లపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, అతి జాగ్రత్తగా గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 కేంద్రా ల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించామని, ప్రతి కేంద్రం సీసీ కెమెరా నిఘా లో ఉంటుందన్నారు. ఈ సారి బయోమెట్రిక్ హాజ రు విధానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ నెల 9న ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఏ చిన్న తప్పు జర గకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఓఎంఆర్ షీట్లు, హాజరైన అ భ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షకు రెండు రోజుల ముందే సెంట ర్ల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించా రు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. నిబం ధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవే క్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించా రు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నా యో లేదో ఒకరోజు ముందే చూసుకోవాలని పేర్కొ న్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కేంద్రాల్లో కనిపిస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని సూ చించారు. అభ్యర్థుల సిట్టింగ్ అరేంజ్మెంట్లు పక్కా గా నిర్వహించాలని, ఇబ్బందులు పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చంద్రమౌళి, తది తరులు పాల్గొన్నారు.

కొత్తూరు పాఠశాలకు రాష్ట్ర స్థాయి అవార్డు



నవతెలంగాణ-రాయపర్తి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పొల్యూషన్ అండ్ కంట్రోల్ బోర్డు వివిధ విభాగాల్లో అవార్డులను ప్రధానం చేయగా విద్యాశాఖ విభాగంలో మండలంలోని కొత్తూరు పాఠశాల ప్రథమ బహుమతికి ఎంపిక కాగా ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఈఆఫ్ఎస్టి ఎ.వాణిప్రసాద్ చేతుల మీదుగా హెచ్ఎం నోముల రంగయ్య, నేషనల్ గ్రీన్ కోర్ ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు కొంక అనురాధ అవార్డును అందుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషితోనే పాఠశాలకు అవార్డు వచ్చిందని తెలిపారు. గ్రామస్తుల సహకారం మరువలేనిది అని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా చెన్నారావుపేట

నవతెలంగాణ-చెన్నారావుపేట



గత రెండు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో వరుసగా చెన్నారావుపేట ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని మండల ప్రజలకు సుపరిపాలనందించి సేవ చేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. మంగళవారం వెలువడిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మండల పరిధిలో అక్కల్‌చెడ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదరించిన చెన్నారావుపేట మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టి చేసిదా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, ఎంపీగా పోరిక బలరాం నాయక్ సారథ్యంలో చెన్నారావుపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నరసయ్య, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, తొప్పెట రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

నీట్-2024 ఎంట్రన్స్ ఫలితాల్లో 'శివాని' విద్యార్థుల ప్రభంజనం






నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నీట్ -2024 ఎంట్రన్స్ ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుబి మోగించారు. శివాని కళాశాల కరస్పాండెంట్ టీ.స్వామి తెలిపారు. నిట్ -2024 ఎంట్రన్స్ ఫలితాలలో 611 మార్కులు సాధించి కార్పొరేటర్ విద్యా సంస్థలకు సమానంగా ఫలితాలు అందుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా శివాని కళాశాల కరస్పాండెంట్ టీ.స్వామి మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన నిట్ - 2024 ఎంట్రన్స్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మా శివాని కళాశాల అద్భుతమైనటువంటి శిక్షణను అందించడం జరుగుతుందన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమీ ప్రోగ్రామింగ్ ప్రణాళిక ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా తయారు చేస్తామన్నారు. అనుభవ జ్ఞులైన అధ్యాపకులతో నిరంతరం పర్యవేక్షణ మోటివేషన్ విద్యార్థులను కూడా మెలికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది. ప్రతి విద్యార్థి పైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలన ఈ విజయాలు సాధించామని ఈ విజయాలకు తోడ్పడిన కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బందానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులు సిహెచ్. సాత్విక 611, ఎస్.సాయిప్రియ 535, వి.భవాని 529, మిగతా 15 మంది విద్యార్థులు 400 పైన మార్కులు సాధించిన విద్యార్థులను శివాని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందించి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో శివాని కళాశాల డైరెక్టర్లు టి.రాజు, ఎస్ రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి సురేందర్ రెడ్డి, వి చంద్రమోహన్తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపుల ముళ్లచెట్లు తొలగింపు



నవతెలంగాణ-కమలాపూర్

ఉప్పల్ నుండి భీంపల్లి వెళ్లే దారిలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సిఐ హరికృష్ణ రోడ్డుకు ఇరువైపుల పెరిగిన చెట్లను జెసిపి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నుండి భీంపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు ఇరువైపులా చెట్లు పెరగడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ఉప్పల్ నుండి భీంపల్లి వెళ్ళు దారిలో రోడ్డు ప్రక్కన పెరిగిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించి రోడ్డును క్లియర్ చేసినట్టు సీఐ హరికష్ణ తెలిపారు. రోడ్డు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించడం పట్ల ప్రయాణికులు రెండు గ్రామస్తుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వృథాగా పోతున్న నీరు-పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కమలాపూర్

ఉప్పల్ గ్రామ పెద్దచెరువు నుండి నీరువృథాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండలంలోని ఉప్పల్ గ్రామపెద్ద చెరువు నుండి గుర్తుతెలియని వ్యక్తులు నీటిని వృథాగా వదిలిపెడుతున్న అధికారులు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం చేపలు పట్టడం కోసం నీటిని వదులుతున్నారని గత వారం రోజుల నుండి ఇదే పరిస్థితి నెలకొన్నదని రాబోయే రోజులలో చెరువు కింద సాగు చేయాలంటే ఇబ్బంది ఎదుర్కొంటామని ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూర్యనాయక్ తండా గ్రామంలోని గుడుంబా స్థావరాలపై బుధవారం పరకాల ఎక్సైజ్ సీఐ పి.తాతాజీ ఆధ్వర్యంలో దాడులను నిర్వహించి 700 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాటు సారా తయారుచేసిన, విక్రయించిన పీడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి, సిబ్బంది ప్రశాంత్, వరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని పసరుగొండలో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చినది వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పసరుగొండ కు చెందిన గజ్జి రాజ్ కుమార్ అలియాస్ చింటూ (19) బంధువులు, మిత్రుల దగ్గర నుండి డబ్బులు అప్పుగా తీసుకొని డిజె సౌండ్ సిస్టం, డెకరేషన్ లైటింగ్ కొనుగోలు చేశాడు. ఈ నేపథ్యంలో డీజే సౌండ్ సిస్టం ద్వారా తాను ఆశించినంతగా డబ్బులు కిరాయికి రాకపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని గత కొంతకాలంగా మానసికంగా బాధపడుతూ మంగళవారం రాత్రి సమయంలో వారి ఇంటిలోని రేకుల షెడ్డు సపోర్టు పైపులకు డెకరేషన్ క్లాత్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై మృతుని తల్లి గజ్జి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దామెర ఎస్సై కొంక అశోక్ పేర్కొన్నారు.

ప్రతిభ చాటుతున్న నెక్కొండ హై స్కూల్ విద్యార్థి

స్టాక్ హెూమ్ జూనియర్ వాటర్ ప్రైజ్ ఇండియా పోటీలకి ఎంపిక



నవతెలంగాణ-నెక్కొండ

ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తగిన తర్ఫీదు, విద్యార్థుల్లో పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో రాణించగలుగుతారని నిరూపిస్తున్నాడు ఈ విద్యార్థి. నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి భట్టు నిఖిల్ వర్మ ప్రఖ్యాత విద్యా సంస్థ ఐఐటి మద్రాసులో జరుగబోయే ఎస్‌జేడబ్లుపి ఫైనల్ పోటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎం.రంగారావు తెలిపారు. ఈ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 400 మంది విద్యార్థులు పోటీపడగా తొలి రౌండ్ లో 25 మంది ఎంపికయ్యారని, రెండో విడతలో ఈ 25 మంది పోటీపడగా ప్రత్యేక పరీక్షలో దేశవ్యాప్తంగా 10 మంది విద్యార్థులను ఎంపికైన విద్యార్థుల్లో నెక్కొండకు చెందిన నిఖిల్ వర్మ ఉండడం విశేషమన్నారు. ఈ పోటీలో సత్తా చాటితే ఆగస్ట్ 24 నుండి 29 వరకు స్టాక్ హెూమ్ లో జరిగే పోటీలకు భారత్ తరఫున పాల్గొనే అరుదైన అవకాశం దక్కుతుందన్నారు. ఐఐటి మద్రాస్‌లో జరిగే పోటీలకు హాజరవుతున్న విద్యార్థి నిఖిల్ వర్మను అభినందిస్తూ హెచ్ఎం ఎం.రంగారావు, గైడ్ టీచర్ పూస కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ విద్యార్థి జాతీయస్థాయిలో పోటీ పడడం పట్ల ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాజకీయ, ఆర్థిక, సాధికారతకై ఉద్యమిద్దాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత జాతీయ మహిళా సమాఖ్య 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం హనుమకొండలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవ సదస్సు కు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాలరామాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ మహిళా హక్కుల పరిరక్షణకై నూతన మహిళా చట్టాల కోసం మహిళల జీవన హక్కుల పరిరక్షణ కోసం 1954, జూన్ 4వ తేదీన కలకత్తాలో అరుణా ఆసఫ్ అలీ రేణు చక్రవర్తి అజారా బేగం విమల ఫ రోకి గీతా ముఖర్జీ వంటి అనేకమంది మహిళ నాయకురాళ్ల ఆధ్వర్యంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆవిర్భవించి 70 ఏళ్లుగా మహిళల హక్కుల సాధనకై నిరంతరం ఉద్యమాలు పోరాటా లు నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత లోపాలను తెలుసుకొని వ్యవహరించి కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని హామీలను నిలబెట్టుకోవాలని విద్యా వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉచిత విద్యను అందించాలని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గడ్డం లలిత తిరుమల, ఎండి అమీనా, మండలి లక్ష్మి, నిమ్మలమాలతి, బైగిరి పుష్ప లత, ఇల్లందుల పద్మ, ఎల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పనిచేయాలి

- **జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

పర్యావరణ పరిరక్షణకు స్వేచంద సంస్థలు , విద్యార్థులు, సామాన్యులు పని చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ లో ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో నేల పునరుద్ధరించడం , ఏడారీకరణను నిరోధించడం, కరువు నీ తట్టుకోవడం అనే అంశం తో నిర్వహించిన కార్యక్రమం లో కలెక్టర్ మొక్కలను నాటారు. సమావేశం లో మాట్లాడుతూ మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు భూమి , నీరు, గాలి పర్యావరణ వ్యవస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, ముఖ్యంగా ఒక సారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ వలన భూమి లోనీ నీరు చేరకుండా అడ్డు తగులుతున్నాయని అన్నారు. దీని వల్ల భూమి నిస్సారం అవుతుందని దీనినీ మనం కట్టడి చెయ్యాలని అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్లాస్టిక్ ను వాడకుండా చర్యలు తీసుకున్నారని అలాగే హనుమకొండ కలెక్టరేట్ సముదాయం లో ప్లాస్టిక్ నీళ్ళ బాటిల్ లను ,ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణ మండలి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారు చెయ్యాలని సూచించారు. గత పది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రభుత్వం చెట్లు పెంచే కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనందరం జిల్లా లో గ్రీనరీ ని వద్ధి చెయ్యడానికి కషి చెయ్యాలని అన్నారు. సమావేశం పాల్గొన్న విద్యార్థులు ,ఇతరుల చే పతిజ్ఞ చేయించారు. ఈ కార్యమంలో డిఎఫ్ ఓ లావణ్య , కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాల వికాస సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

బాల వికాస సేవలు సద్వినియోగం చేసుకోవాలని జల వికాస సంస్థ డివిజన్ అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, బాల వికాస ప్రతినిధి సంపత్ అన్నారు. గురువారం మండలంలోని రామవరంలో బాల వికాస వాటర్ ప్లాంట్ మహాసభ ప్లాంట్ అధ్యక్షులు జినుకల రజనీకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి బాలవికాస వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటును ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామస్తుల భాగస్వామ్యంతోనే వాటర్ ప్లాంట్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వర్తించగలుగుతారన్నారు. ప్లాంట్ అధ్యక్షులు రజనీకుమార్ మాట్లాడుతూ బాల వికాస సంస్థ సాంఘీక సేవా సంస్థ సహకారంతో 162 మంది సభ్యులతో భాగస్వామ్యంతో ప్లాంట్‌ను ప్రారంభించామన్నారు. జినుకల భూలక్ష్మీ, నర్సయ్యల జ్ఞాపకార్థంతో జినుకల మొగిళి, కోమల దంపతుల ఆర్థిక సహాయంతో ప్లాంట్ గది నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్లాంట్ నిర్వహణకై రూ.5లకే 20 లీటర్‌ల నీటిని అందిస్తున్నామన్నారు. మహాసభ అనంతరం ప్లాంట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జినుకల నర్సింహారాములు, ఉపాధ్యక్షులుగా జినుకల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా జినుకల రజనీకుమార్, సహాయ కార్యదర్శి జినుకల అశోక్, కమిటీ సభ్యులుగా జినుకల రాంబాబు, జినుకల విజేందర్, దండు రమాదేవి, కొడారి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మిత్రబృందం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆర్యవైశ్య మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని మేదరివాడలో మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మిత్ర బృందం వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా దాతల సహకారంతో సుమారు లక్ష మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మురళీధర్, వీరభద్రయ్య, పరమేశ్వర్, సురేందర్, సురేష్, రఘు, గణేష్, కళావతి, జయప్రకాష్, ధనలక్ష్మి, సంపూర్ణ, వనజ, సుప్రియ, జ్యోతి, రాజమణి, హరి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



నవతెలంగాణ-నర్సంపేట

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అటవీ శాఖాధికారి నాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ ఆవరణంలో 10(టీ) బెటాలియన్, ఎన్‌సీసీ, అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. పాకాల చెరువు కట్టపై ప్లాస్టిక్, వ్యర్థాలను శుభ్రపర్చారు. అభయారణ్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారి నాగరాజు మాట్లాడుతూ చెట్లను కాపాడుకోకపోతే పర్యావరణం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరు చెట్లను కాపాడడంతో పాటు విరివిగా మొక్కలు నాటి పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకాలను మానుకోవాలని వ్యర్థాల వల్ల పర్యావరణం మరింతగా దెబ్బతింటూ మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రకాష్, ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు హారిక, అరుణ, సుకన్య, సుహాసిని, అనూష, భారతి, సుష్మ, యాస్మిన్ గౌడ్, అస్రా బేగం, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గిరిగాని సుదర్శన్, బెజ్జంకి ప్రభాకర్, రాజశేఖర్, సారంగం, అటవీశాఖ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం

నవతెలంగాణ-శాయంపేట

రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు బేరుగు రాకేష్ అన్నారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, గెలిచిన ఓడిన ప్రజలలోనే ఉంటామని స్పష్టం చేశారు.

అప్పని ప్రసాద్‌కు కేయూ డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ పరిశోధకుడు ప్రసాద్ అప్పని కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ ప్రసాద్ అప్పని "ఇంపాక్ట్ అఫ్ కార్పొరేట్ ఆక్షన్స్ ఆన్ స్టాక్ ప్రైసెస్స్-ఎ స్టడీ అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య పి.వరలక్ష్మి పర్యవేక్షణలో పూర్తీ చేసారు. కరీంనగర్ వాస్తవ్యులు అయిన డాక్టర్ ప్రసాద్ అప్పని ప్రస్తుతం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. పులువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ప్రసాద్ అప్పనిని అభినందించారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటి స్తూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని జల్లి, శంకర్‌తండా, లింగగిరి బీసీ కాలనీ, జీడిగడ్డ తండా, బాపునగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలు కమిటీల ద్వారా చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి పాఠశాలలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, నీటి సరఫరా, స్లాబ్ ప్రహరీ గోడల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు విద్యాశాఖ అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏక రూప దుస్తుల పంపిణీ విద్యార్థులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి గోవిందరావు, మండల నోడల్ ఆఫీసర్ బి. సరళ, డిఈ రాజశేఖర్, ఏఈ నరేష్, హెచ్ఎం కట్టస్వామి, మహేందర్, భాస్కర్, శౌరీ, అనిల్, శ్రీను, రవి, బద్రు, పీఎస్‌లు మాలతి, శ్రీనాథ్, సంపత్, మెసెంజర్ యాదగిరిలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తిచేయాలి

నవతెలంగాణ-శాయంపేట

వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు త్వరితగతిన ధాన్యం కోతలు కోసి కొనుగోలును పూర్తి చేయాలని ఏపీఎం శ్రీధర్ రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు పూర్తయిందని, శాయంపేట మండలంలో ఇంకా ధాన్యం కొనుగోలు నడుస్తుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ముందు ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చూడాలన్నారు. కొనుగోలుకు రైతులు కూడా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి విజయ్, ఏఈఓ అర్చన, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

చెన్నారావుపేట : ముదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల దశాబ్ది వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జల్లిలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాట కుమారస్వామి, యాట సుధాకర్, చెట్ట బోయిన శ్రీను, చెట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్,దొంతర బోయిన నాగేష్,రొడ్డ కుమారస్వామి,భాష బోయినరాజు, దొంతర బోయిన అశోక్, బోల్ల రాంబాబు,బోనగిరి శరత్,వాకిటి ప్రదీప్ ముదిరాజ్ లతో పాటు కుల పెద్దలు, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలి : డీవైఎఫ్ఐ






నవతెలంగాణ-సుబేదారి

ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం బాధ్యతగా తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమేఖ్య (డివైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం 49వ డివిజన్ ప్రగతినగర్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాలోచిత మానవచర్యల వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న అనార్థాల గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రకృతి సహజసిద్ధంగా ప్రసాదించిన విలువైన సంపదలు భూమి, గాలి, నీరు, వృక్షాలు వీటి మీద ఆధారపడి జీవనం సాగించే మానవులకు తరగని సంపదలభ్యత పర్యావరణం అయితే సకల జీవ రాశులకు ప్రాణాధారమైన పర్యావరణం చేతులారా మార్పులు చేస్తూ నష్టపరుచుకుంటున్నారన్నారు. అభివృద్ధి అంటూ, ఆర్థిక అవసరాలు అంటూ అమ్మలాంటి ప్రకృతిని దాడి చేసి దోచుకుంటున్నారన్నారు. ప్రకతిని ప్రేమించండి పర్యావరణాన్ని రక్షించండి అంటూ భావితరాల భవిష్యత్తు కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పేర్కొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం వంటి కొన్ని సందర్భాలలో మొక్కలు నాటడం పరిమితం కాకూడదని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగాలని సూచించారు. నాటిన మొక్కలు సాఫీగా ఎదుగుదలకు, నిశ్చింతగాబతకాలంటే వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్ , సముద్రాల అనిల్, మురళి, చామంతి, శారదా, శ్రీవేణి, ప్రశాంత్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనరుల సక్రమ వినియోగంతోనే మనవడ

ధర్మసాగర్ : ప్రకృతి వనరుల సక్రమ వినియోగంతోనే మానవ మనుగడ ఉంటుందని డాక్టర్ రాములు అన్నారు. బుధవారం మండలంలోని దేవనూరులోని ఇనుపరాతి గుట్టలో జనవిజ్ఞాన వేదిక,యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్వి రాన్మెంటల్ ప్రొటెక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఇనుపరాతి గట్టల్లో ట్రెక్కింగ్ నిర్వహించారు.తదనంతరం శ్రవణ్ కుమార్ అధ్యక్షతన భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువు స్థితిస్థాపకత అను అంశాన పర్యావరణ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. ఇందులో జన విజ్ఞాన వేదిక పర్యావరణ విభాగం రాష్ట్ర కన్వీనర్ ధర్మ ప్రకాష్ రచించిన "దేవునూర ఇనుపరాతి అటవీ గట్టు హనుమకొండ కే ఆయువు పట్టు" అనే బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్, దుర్గాచార్యుల పర్యావరణ గీతాలు,కవితలు ఆహుతులను అలరించాయి. అనంతరం సదస్సు ప్రధాన వక్త విశ్రాంత జంతుశాస్త్ర ఆచార్యులు డాక్టర్ రాములు మాట్లాడుతూ ప్రకృతి వనరుల సక్రమ వినియోగంతోనే మానవ మనుగడ ఉంటుందన్నారు. ప్రకృతి వనరులపై ఆధిపత్యం ప్రజల చేతుల్లో ఉండాలన్నారు.కీలక ఉపన్యాసం చేసిన విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ దేవునూర్ ఇంపరాతి గట్లను రిజర్వ్ ఫారెస్ట్ గా ప్రకటించాలన్నారు.ఈ ప్రాంతంలో ఇచ్చిన అక్రమ పట్టాలను రద్దుపరిచి,అక్రమ మైనింగ్ నిర్వహించకుండా చూడాలని అన్నారు.ధర్మసాగర్ చెరువు పరిసర సుందర కాకతీయ కట్టడాలను కలుపుకొని ఎకో టూరిజం గా అభివద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నూతనంగా ఎంపీగా ఎంపికైన కడియం కావ్య కషి చేయాలన్నారు. ఇటీవల కాలంలో మరణించిన దివంగత ప్రకతి ప్రేమికులు నల్లల రాజయ్య, ఎగ్గని నాగయ్యలకు సమావేశం సంతాపం తెలిపి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పర్యావరణ క్లబ్ల నుండి రాజు, రవీందర్ కిషోర్, నాగార్జున, తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాలల ఆచార్యులు కుర్షిత్ అహ్మద్, విశ్రాంత మండల పరిషత్ అభివద్ధి అధికారి బ్రహ్మాచారి, ఇగ్నైటెడ్ మైండ్స్ సంస్థ నుండి బిక్షపతి, జగన్మోహన్, శ్రీనివాస్, స్థానిక గ్రీన్ వారియర్స్ కమలాకర్ స్వామి బందం తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజ్ ఎన్‌సీసీ ఆర్మీ క్యాడేట్స్ ర్యాలీ

ప్రపంచ పర్యావరణ దినం ను పురస్కరించి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ సి సి ఆర్మీ క్యాడేట్స్ పదవ తెలంగాణ బెటాలియన్ తరపున యూఎన్ఈపి పిలుపుమేరకు ట్రైడ్ టర్నర్స్ ప్లాస్టిక్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ర్యాలీ రూపంలో నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ నుండి అదాలత్ అక్కడినుండి మరలా కళాశాలకు ర్యాలీగా ఎన్సిసి క్యాడేట్స్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు గురించి స్లోగన్స్ రూపంలో నినాదించుకుంటూ అవగాహన కలిగించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి శాడ గారు మాట్లాడుతూ రాబోయే తరాలకు మనం ఇప్పుడు అనుభవించే ప్రకతి పరిసరాలను అందించాలంటే వాటిని రక్షించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని కావున భావితరాలను దష్టిలో ఉంచుకొని పర్యావరణ హానికారి అయిన ప్లాస్టిక్కు పూర్తిగా నివారించినప్పుడే మనం భూమిని పర్యావరణాన్ని రక్షించిన వాళ్ళమవుతాం అందుకే సమాజంలో అవగాహన కల్పించడం కోసం ఎన్సిసి క్యాడేట్స్ 10వ తెలంగాణ బెటాలియన్ తరపున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగయ్య ఉపాధ్యాయులు పిఐ.భాష, ఎన్సిసి 10వ బెటాలియన్ క్యాడెక్స్ ఎస్ యూఓ రాజ్ కుమార్, భావన, ప్రవీణ్, నితిన్, కిరణ్, అనుష, స్రవంతి, బాబా, వినీత్, సిద్దు మొదలైన వారు పాల్గొన్నారు.

సుబేదారి : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సూపర్ వైజర్ కవిత ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండలో అంగన్వాడీ కేంద్రంలో తల్లులు పిల్లలతో మొక్కలు, విత్తనాలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరిన్ని చెట్లను నాటాలని, చెట్లు పెంచడం వలన కాలుష్యం అరికట్టేందుకు, ప్రాణవాయువుకు పెంచేందుకు దోహ ద పండుతా యి. వ్యర్థాలను, ప్లాస్టిక్ తగ్గించాలని, కాలుష్యాన్ని అరికట్టాలని మనందరం కలిసి పనిచేసి మన భూమిని పచ్చగా ,పరిశుభ్రమైన ప్రదేశంగా ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్ని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, తల్లులు, పిల్లలు ప్పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో నీ దామెర సెంటర్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గుమ్మడి కల్పన హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని. నీటి నిల్వలను పెంచాలని ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని చెట్లను నరికి వేయకూడదని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని ప్లాస్టిక్ మరియు ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా వాటిని సేకరించి రీసైక్లింగ్ జరిగే విధంగా గ్రామాలలో పొడి చెత్త సేకరణ చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని అలాగే తడి చెత్తను ఇంట్లో ఎరువుగా తయారు చేసుకునే విధంగా అందరూ అవగాహన కలిగి ఉండాలని పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని ఎంపీడీవో అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో విత్తన బంతుల తయారు చేసే విధానం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. మునగ, గానుగ, చింతా, వేపా విత్తన బంతులు తయారు చేయడం జరిగినది. దామెర సెక్టార్ ఆధ్వర్యంలోని ల్యాదెళ్ల, సింగరాజుపల్లి,కోగీల్వాయి ,పులుకుర్తి మొదలైన అన్ని గ్రామాలలో ప్లాస్టిక్ సేకరణ వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేయడం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి ,ఫీల్డ్ అసిస్టెంట్ సారంగపాణి, అంగన్వాడీ టీచర్స్ కోమల, గౌరీ, హెల్పర్లు, తల్లులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన 'కొమ్మూరి'



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల గెలుపొందిన జనగామ జిల్లాకు చెందిన లోక్‌సభ సభ్యులతో కలిసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ డాక్టర్ కడియం కావ్య తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అలాగే మంత్రి కొండ సురేఖను కూడా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పార్లమెంట్ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు.

సీఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం నుంచి ఎంపీగా గెలిచిన, ఆయన కూతురు డాక్టర్ కడియం కావ్య హైద్రాబాద్‌లో సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎంపీ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలుపొందిన కావ్యను సీఎం అభినందించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- వరంగల్ ఎంపీగా కావ్య విజయంపై అభినందనలు

నవతెలంగాణ-పాలకుర్తి

వరంగల్ ఎంపీగా కడియం కావ్య అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పాలకుర్తి నియోజకవర్గం నుండి కడియంకావ్యకు అత్యధిక మెజారిటీ అందించామని తెలిపారు. కావ్య విజయానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితో 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పనిచేశారని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అందుబాటులో ఉంటూ అండగా నిలిచామని తెలిపారు. వరంగల్ ఎంపీ అభ్యర్థికి పాలకుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ తీసుకు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని, వరంగల్ ఎంపీగా విజయం సాధించిన కడియం కావ్యను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.



'కావ్య'కు 'పొట్లపల్లి' శుభాకాంక్షలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య భారీ మెజారిటీతో గెలుపొందిన క్రమంలో బుధవారం చిల్పూర్ దేవస్థాన పాలక మండలి మాజీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పల్లగుట్ట వాసి డాక్టర్ సుమన్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం సాధించిన నేపథ్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన లింగాలఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటుగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత వంశీకృష్ణ ఉన్నారు.



పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

వరంగల్ ఎంపీగా కడియం కావ్య విజయానికి కృషి చేస్తూ సహకరించిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల తరహాలో వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా కడియం కావ్య గెలుపు కోసం పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. కష్టపడిన కార్యకర్తలందరికీ, ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అండగా ఉంటారని తెలిపారు. కడియం కావ్యకు పాలకుర్తి నియోజకవర్గం నుండి 39,749 ఓట్ల మెజార్టీని అందించేందుకు కష్టపడిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇది స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం యాక సోమయ్య, ఎండి సలీం, కమ్మగాని నాగయ్య, మొలుగూరి యాకయ్య, నునావత్ హరిలాల్ నాయక్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా అంతా కాంగ్రెస్ మయం..!

స్థానిక సమరానికి సమాయత్తమవుతోన్న నేతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు వెల్లడయ్యాయి. జిల్లా అంతా కాంగ్రెస్ మయంగా మారిపోయింది. కాంగ్రెస్ క్యాడర్‌లో నూతన ఉత్సాహం ఉరకలెత్తుతోంది. ఇదే ఊపులో కనుచూపుమేరలో పంచాయితీ ఎన్నికలతో పాటు స్థానిక సమరం రా... రమ్మంటోంది. గ్రామాల్లోని ద్వితీయ శ్రేణి నాయకుల ఉత్సాహానికి ఇక అడ్డంకేం ఉంటుంది. అందుబాటులో ఉన్న వనరులను సమకూర్చుకుంటున్నారు. ఇదే ఊపులో ప్రజల ఆదరణ ఉన్నప్పుడే స్థానిక ఎన్నికల సమరంలో గట్టెక్కాలని వారి ఉబలాటం. దాదాపు 10సంవత్సరాల నుండి గ్రామ, మండల స్థాయిలో ఉండే నాయకులకు పదవులు కరువయ్యాయి. కొత్త సభలకు జరిగిన ఎన్నికల కంటే పంచాయితీ, స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలను గ్రామీణ ప్రాంతాల్లోని నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. సర్పంచ్, ఎంపీటీసీ, పదవులతోపాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ చైర్మన్ తదితర పదవులు నేతలను ఊరిస్తున్నాయి.

జనగామ నియోజకవర్గం తప్ప...

జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి నియోజకవర్గాలున్నాయి. 2023 చివరలో జరిగిన శాసన సభ సాధారణ ఎన్నికలలో పాలకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలుపొందగా జనగామ, స్టేషన్‌ఘన్పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికైన కడియం శ్రీహరి తన కుటుంబంతో పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. రెండు రోజుల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో వరంగల్ స్థానం నుండి కడియం శ్రీహరి తన కూతురు డాక్టర్ కావ్యను కాంగ్రెస్ తరపున గెలిపించుకున్నారు. జనగామ శాసనసభ నియోజకవర్గం నైసర్గికంగా భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బంపర్ మెజార్టీ వచ్చింది. ప్రతి పోలింగ్ బూత్ లోను కాంగ్రెస్‌కు ఆధిక్యం కనిపించింది.

కాబట్టి లోక్‌సభ ఎన్నికల లో కాంగ్రెస్ మాయమైందని చెప్తున్నారు. బీఆర్ఎస్ తరపున జనగామ జిల్లాలో ఉన్న ఏకైక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ఓట్లు రాబట్టడంలో విఫలమయ్యారని అంటున్నారు. నాయకులందరూ ఒకే తాటిపైకి వచ్చినట్లు కనిపిస్తున్నా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కూడా ఎక్కువేనని అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. కాంగ్రెస్ పార్టీని విమర్శించాలంటే ప్రతిపక్షం అవసరం లేదనే ఇది సాధారణంగా దేశమంతా చెప్పుకునే నానుడి.

స్థానిక సమరానికి సై...

చట్టసభలకు ఎన్నికలు ముగిసి ఫలితాలు విలువలతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, పార్టీ క్యాడర్ అంతా స్థానిక సమరానికి సై అంటూ కాలుదువ్వుతున్నారు. దాదాపు దశాబ్దం కాలం పాటు దూరంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల కోసం అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకునే పనిలో పడ్డారు.

గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ పదవులు కీలకం. మండల స్థాయిలో ఎంపీపీ, జెడ్పీటీసి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ అత్యంత కీలకమైన పదవులు. పార్టీలో ఎప్పటినుండో ఉన్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఇటీవల వివిధ పార్టీల నుండి వచ్చి చేరిన వలస పక్షులు ఈ పదవులకు పోటీ పడతాయి. పార్టీ జిల్లా అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం సీనియర్లను, వలస వచ్చిన వారిని సమన్వయం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఒక్కో గ్రామంలో ఓటర్ల సంఖ్యను, జనాభాను బట్టి ఆర్థిక వనరులు అవసరం అవుతాయి.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత









- డీఎంహెచ్‌వో డాక్టర్ హరీష్ రాజ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా డివిజన్ కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను, అడవులను రక్షించుకుంటే తద్వారా వర్షాలు కురవడంతో కరువును నివారించుకోవచ్చని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. ప్లాస్టిక్ వినియోగం పెరగడం, చెట్ల నరికి వేత, వాయు కాలుష్యం, జల కాలుష్యం వంటి చర్యలు పర్యావరణానికి ప్రమాదకరంగా మారాయన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ రవీందర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ అశోక్, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రసన్న క్రిష్ణ సీహెచ్ఓ సాంబయ్య, డాక్టర్ అజయ్ కుమార్, శేషయ్య, మురహరి, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎంపీడీవో రాములు

పాలకుర్తి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఎంపీడీవో ఆవుల రాములు సూచించారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో ఎంపీడీవో రాములు, మండలంలోని తొర్రూరులో ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య ఉపాధి కూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ రాబోవు తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో అలసత్వం వహించిన కారణంగానే కరువు ఏర్పడుతుందని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మొక్కలు నాటాలని గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు ఉపాధి కూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అంబాల మంజుల, పంచాయతీ కార్యదర్శులు మహేష్, చంద్రశేఖర్, వెంకటాచారి, రమ్య, శిరీష, శ్రీకాంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు కుమార్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచి పుడమి తల్లికి పునర్జీవం పోయాలి

లింగాలఘనపురం : మొక్కలు పెంచి పుడమి తల్లికి పునర్జీవం పోయాలని పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక లింగాల గణపురం పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరు మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించబడి నేటికీ 67 వసంతాలు పూర్తి చేసుకొని పాఠశాల ప్రారంభం రోజు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద పార్కులో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ ఉత్పత్తులు తగ్గించాలి. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు పెద్ద పీఠం వేయాలి, కాలుష్యాన్ని నివారించాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి, జీవావరణ వ్యవస్థను కాపాడాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రేమికులుగా మారి మొక్కలుపెంచి, పుడమి తల్లికి పునర్జీవం పోయాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు కేమిడి బిక్షపతి ఎంపిటిసి, ఎడ్ల రాజు, పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులు కర్రే వీరన్న, బొడ్డు వెంకన్న, వంగ మురళి, రాగల ఉపేందర్, బోయిని రమేష్, ఓడపల్లి శ్రీధర్, పల్లపు కార్తీక్, ఉడుగుల భాగ్య, గట్టగళ్ళ అనిల్, ఎదునూరి వీరన్న, వంగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రవేశం

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ప్రవేశానికి ఎంపిక చేయబడిన విద్యార్థులకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో అలాట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 7.0 జీపీఏ సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగుల విద్యార్థులకు ఆన్లైన్ ఆటోమేటిక్ సిస్టం ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి దయానంద రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి.రవీందర్, ఎంపికైన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీళ్ల పైపుల లీకేజీలతో...

లోపించిన అధికారులు పర్యవేక్షణ

బురదమయంగా గ్రామాలు..!

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో వీధులన్నీ బురదమయంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. గ్రామాలలో వచ్చిరాని మంచినీళ్లతో వివిధ గ్రామ పంచాయతీలలో గిరిజన తండాలలో వ్యవసాయ బావుల నుండి మోటర్లు పెట్టి తండాలలో మంచినీళ్లు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో బజార్లన్నీ బురదమయంగా ఉంటున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ పైప్‌లైన్లు లీకై గ్రామాలలో ఎక్కడ చూసినా బజార్లపై బురదమడుగులు కనిపిస్తున్నాయి. మూలమర్రి తండ, వాల్యతండా, వెంకంపాడు, ఎలమంచిలి తండా, వెంకట్యానాయక్ తండా, దంటకుంట తండా, ఎల్లంపేట, గుర్రప్ప తండ, ఎడ్జెర్ల, తాళ్లఉక్కల్, తదితర గ్రామాలలో మంచినీళ్ల పైపుల లీకేజీలతో రోడ్లపై నీరు చేరి బజారులన్నీ బురదమయంగా మారుతున్నాయని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం రాకముందే బజార్లన్నీ బురదమయంగా ఉండడం బాధాకరమని, వర్షాలు వస్తే ఈ రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని ఆయా గ్రామాల యువకులు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాలు పర్యటించకుండా మండల స్థాయి అధికారులు ఆఫీస్‌కే పరిమితం అవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పరిరక్షణ లేక ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్తంగా ఉందని గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని గ్రామాలలో అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



లీకేజీలకు మరమ్మతులు చేయిస్తాం : వై.పూర్ణచందర్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి



మండలంలో పైపులైన్ లీకేజీలు రోడ్ల బురదమయంగా ఉన్న పరిస్థితి మా దృష్టికి రాలేదని, విచారణ చేపట్టి సమస్యఉన్న ప్రాంతంలో సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు స్పెషలాఫీసర్లు గ్రామాలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామాలు తిరిగే విధంగా సూచనలు చేస్తామని పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు వెంటనే చేపడతామని, మండల పంచాయతీ విస్తరణ అధికారి వై.పూర్ణచందర్ రెడ్డి తెలిపారు.



యూట్యూబ్‌లో సందడి చేస్తున్న జనగామ కలం గళం

నవతెలంగాణ-జనగామ

జనగామ సిసిసి జనగామ (కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ) ఆధ్వర్యంలో ఇటీవల యూట్యూబ్ ఛానల్‌లో విడుదల చేసిన జనగామ కలం గళం కవులు కళాకారుల సందడే సందడి అనే ప్రత్యేక కార్యక్రమం వీక్షకులల్లో సందడి చేస్తుంది. జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక సహకారంతో సుమారు 20 మంది కవులు కళాకారులతో రూపొందించిన ఈ కార్యక్రమం పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహచారి వ్యాఖ్యతలుగా వ్యవహరించి కొనసాగించగా జి. కృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ప్రారంభంలో మంచి సందేశాన్ని అందించారు. జనగామ కేంద్రంగా ప్రారంభించిన సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు వీక్షించి షేర్, లైక్, సబ్స్క్రైబ్ ,కామెంట్ చేయాలని నిర్వాహకులు బుధవారం జనగామలో విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో డిఒపి నేనావత్ దశరథ్ నాయక్ లక్ష్మి ప్రసన్న డిజిటల్ స్టూడియో, జనగామ,కవులు, కళాకారులు లగిశెట్టి ప్రభాకర్, టి.రామచంద్రం, మల్యాల జనార్ధన్‌చారి, గొలుసుల ఎల్లయ్య,అంబాల శివనాద్‌గౌడ్, కోడం కుమారస్వామి, బుదారపు లావణ్య, జనగామ గానకోకిల వసంత, రేణుకుంట్ల మురళి, చిలుమోజు సాయికిరణ్, బహుజన నిరోష, కె.జగదీశ్వరి, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్, రాగల్లదప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు ఆధైర్య పడవద్దు

నవతెలంగాణ-బచ్చన్నపేట

కార్యకర్తలు ఎవరు ఆధైర్య పడవద్దు అని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2001 నుండి ఎన్నో ఉద్యమాలు చేసి, తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మనము అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఓటమిలతో ఎవరు కృంగిపోకుండా కార్యకర్తలు ఉండాలని, కార్యకర్తలను కాపాడుకోవడానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మనకు ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి కృషి చేయాలని కోరారు. ఇలాంటి ఓటములకు ఆధైర్య పడవద్దు అని పిలుపు నిచ్చారు.

రక్తదానం చేసిన సీపీఎం మండల కార్యదర్శి

నవతెలంగాణ-గార్ల



సూర్యాపేటలోని బేబి కేర్ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పది రోజుల చిన్నారి మేధాశ్రీకి బుధవారం సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా ఉచితంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు, అందోళనలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై స్పందించే శ్రీనివాస్ అనారోగ్యానికి గురైన చిన్నారికి రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా 608వ రక్తదానం చేసి దాతృత్వం చాటుకున్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు రాని యువతలో ఉన్న అపోహలను తొలగించడనికి నాయకులు రక్తదానం చేయడానికి ముందుకు రావడం, సుమారుగా రెండు వందల కిలోమీటర్ల దూరంకు వెళ్ళి చిన్నారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారని రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్ రావు, కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణలతో పాటు పలువురు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

మానుకోట విద్యార్థికి నీట్-24లో 626 మార్కులు

నవతెలంగాణ-మహబూబాబాద్



పట్టణంలోని రామచంద్రపురం కాలనీకి చెందిన గోరుగంటి వెంగళరావు మాధవి దంపతుల కుమారుడు అనిక్ రావు నీట్-24 ఫలితాల్లో 720 మార్కుల గాను 626 మార్కులు సాధించి మెడికల్ సీటు ఖరారు చేసుకున్నారు. అనిక్ రావు మహబూబాబాద్‌లో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు మానుకోటలోని మహర్షి విద్యాలయంలో విద్యను అభ్యసించారు. 8వ తరగతి నుంచి టెన్త్ వరకు ఎస్సార్ ప్రైమ్ వరంగల్‌లో విద్యను అభ్యసించి సీబీఎస్ఈలో 95 శాతం మార్కులు సాధించారు. శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివి 96 శాతం మార్కులు సాధించారు. తనకు కాకతీయ, ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు వెంగళరావు మాధవి మాట్లాడుతూ తమ కుమారుడు నీట్‌లో మంచి ర్యాంక్‌తో మెడికల్ సీట్ ఖరారు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

దిక్కుతోచని 'గులాబీ'లు..!

- 'కారు' పొమ్మంటుంది... కాంగ్రెస్ వద్దంటుంది..?
- రాజకీయ భవితవ్యంపై అయోమయం..!



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ నేతల పరిస్థితి అయోమయంగా మారిందని చెప్పక తప్పదు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రభుత్వం పడిపోవడంతో తమ భవితవ్యం ఏంటని ప్రశ్నార్థకంలో పడిపోయారు అనేది రాజకీయ నాయకుల విశ్లేషణ.కానీ బీఆర్ఎస్ నాయకులు మాత్రమే పోరాడుతాం... పోరాటం మాకు కొత్త కాదు... అంటూ ఢాంబికాలు పలుకుతున్నారు. జిల్లాలోని ప్రధాన నాయకులు ఏనాడు ప్రతిపక్షంలో పనిచేసిన దాఖలాలు లేవు. వాళ్ళ రాజకీయ ప్రవేశం చేసింది మొదలు నేటి వరకు ప్రజాప్రతినిధులుగా చలామణి అయ్యారు. లేదంటే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరిపోయి ఆ కండువాళ్ళతో హల్చల్ చేశారు. ఇప్పుడు ప్రభుత్వం పడిపోయి పదవులు పోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో కొట్టు మెట్టాడుతున్నప్పటికీ పైకి మాత్రం పోరాడితే పోయేది లేదు. కేసులు జైలు తప్ప అంటూ కార్యకర్తలకు ధైర్యంచెప్పే పనిలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో లేకున్నప్పటికీ మధ్యలో వచ్చి పార్టీ పదవులు అలంకరించిన నాయకుల భవితవ్యం ప్రశ్నార్థకంలో పడింది. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఇంత ఘోర పరాభవం ఎప్పుడు అనుభవించలేదు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన రెండోసారి నుంచి ఉద్యమకారులను పూర్తిగా విస్మరించి ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికే పెద్ద పీట వేస్తూ వచ్చారు. ఆ ప్రభావమే ప్రధానంగా కనిపించింది. గతంలో మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో మహబూబాబాద్‌లో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలు ఎస్టీలకు రిజర్వ్ కావడంతో పార్లమెంట్ స్థానం కూడా ఎస్టీలకు రిజర్వ్ కావడం మెజార్టీ జెడ్పీటీసీ, ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవులు ఎస్టీలకు రిజర్వ్ కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన ఎస్టీ నాయకులు మానుకోటపై కన్నేసి ఇక్కడ రాజకీయ అధికారం కోసం వచ్చి చేరారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 2001 నుంచి 2012 వరకు ఉద్యమంలో లేని వారే నేడు ప్రధాన పదవులు అనుభవించారు. ఇప్పటికే సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ పదవులు పోయాయి. మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రాబోయే కాలంలో జెడ్పీ చైర్మన్ జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు మున్సిపాలిటీలో కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ప్రధానంగా కనిపిస్తుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లో ఉన్న ఓడిన పదవులు ఉన్న ముఖ్య నాయకులు చూపు ఇతర పార్టీల వైపు కనిపిస్తుంది. పైకి మాత్రం మేము బీఆర్ఎస్‌ను వీడేది లేదంటూ బీఆర్ఎస్‌లోనే ఉంటామంటూ బీరాలు పలుకుతున్నారు. బీఆర్ఎస్‌లో అగ్ర నాయకత్వంలో ఉన్న ప్రధాన నాయకులు వారి రాజకీయ జీవితంలో ప్రధానంగా టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో రాజకీయ పదవులు అనుభవించిన వాళ్లే ఇప్పటికే కొంతమంది ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధం అయినప్పటికీ ఆ పార్టీ గుర్తుపై పోటీ చేయడానికి ఉత్సాహం చూపినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ద్వారాలు మూసి వేసినట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం జెండా పట్టుకుని అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నాయకుల చేరికలను దూరం పెడుతున్నట్లు సమాచారం. డోర్నకల్‌లో, గూడూరులో కొంతమంది నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినప్పటికీ కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి పార్టీ ససే మీరా అనడంతో మీద త్రిశంకు స్వర్గంలో కొట్టు మిట్టాడుతున్నారు. ఇప్పటికీ కొంతమంది ఎంపీపీలు, జెడ్పీటీసీలు బీఆర్ఎస్‌కు దూరంగానే ఉంటూ కాంగ్రెస్ పార్టీలో చేరకున్నప్పటికీ మద్దతు ఇస్తూ మేము మీ మనుషులమే అంటూ చెప్పుకుంటున్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ మళ్లీ బతుకుతుందని బట్ట కడుతుందని నమ్మకం ప్రజల్లో లేదు. ప్రెస్‌మీట్‌లు పెట్టి మేము పోరాడుతాంఅని... కార్యకర్తలకు అండగాఉంటామని చెబుతున్న నాయకులు ఎంతకాలం బీఆర్ఎస్‌లో ఉంటారో వేచి చూడాల్సిందే..?!

డాక్టర్లు ప్రతీ రోజు అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్‌వో కళావతి భాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్‌సీడీ క్లినిక్ డాక్టర్లు ప్రతిరోజు అందుబాటులో ఉండాలని డిఎంహెచ్‌వో కళావతి భాయ్ ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయి మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని ఎన్‌సిడి క్లినిక్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను, రికార్డులను పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. డాక్టర్ సతీష్‌ను ప్రతిరోజు అందుబాటులో ఉండి ప్రజలకు సేవచేయాలని ఆదేశించారు. పాలియేటివ్ కేర్ యూనిట్ సందర్శించి వయసు మళ్ళిన వారి ఆరోగ్య విషయమై ఆరాతీసి వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చారు. డాక్టర్ అనిత, సిబ్బందిని, రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి మెరుగైన సేవలు అందించడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆలన వాహనం ద్వారా ప్రతిరోజు జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్న వయసు మళ్ళిన, లేవలేని,మంచంపైనే ఉండే ప్రజలుకు ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలు, మందులు, ఫిజియోథెరపీ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని సిబ్బందికి వివరించారు. కావలసినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు, గీత, ఎన్‌సిడి జిల్లా కోఆర్డినేటర్,సిబ్బంది పాల్గొన్నారు.

టీజీ పీఎస్‌సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు బయోమెట్రిక్‌పై శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్



జూన్ 9న నిర్వహించనున్న టీజీ పీఎస్‌సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు బుదవారం పట్టణంలోని ఎన్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 12 సెంటర్లకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు 34 మంది, బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రావు పిపిటి ద్వారా సీటింగ్ ప్లాన్, విధులు, టైమింగ్ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి చెన్నయ్య బయోమెట్రిక్ ప్రాముఖ్యత, బయోమెట్రిక్ హాజరు ఏవిధంగా తీసుకోవాలి తగిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బయోమెట్రిక్ అధికారులు సిఐ సత్యనారాయణ, ఎస్ఐ దిలీప్ పాల్గొన్నారు.

విత్తన షాపులలో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం-1లో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు ఆధ్వర్యంలో విత్తన షాపుల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ విత్తన షాపులలో ధరల పట్టిక, స్టాక్ బోర్డ్, ఇన్వైస్ బిల్స్, క్యాష్ బిల్, ఫార్మర్ డీటెయిల్స్ రిజిస్టర్, గోదాముల్లో తనిఖీలు నిర్వహించారు. షాపులలో అనుమతులు లేని విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని, డీలర్లు హ్యాండ్ టు హ్యాండ్ సేల్స్ చేయకూడదని, గ్రామాల్లో మొబైల్ ద్వారా అమ్మడం గాని జరుపకూడదని, విత్తన షాప్ డీలర్ల అందరూ సీడ్ యాక్ట్ ప్రకారం లోబడి నిబంధనలు పాటించాలని సూచించారు. లేనియెడల సీడ్ యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ, వ్యవసాయ విస్తరణ అధికారి జి. సురేష్, షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సమస్యల పరిష్కారం కోసం 7న నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుర్ర మహేష్ పిలుపు నిచ్చారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పరతగిరి గ్రామంలో ఉపాధి కూలీలను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ మాట్లాడుతూ ఉపాధి సమస్యలను పరిష్కారం కోసం ఈనెల7న కలెక్టర్ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా 10న రాష్ట్ర ఉపాధి సదస్సు ఉంటుందని, ఈ సదస్సులో మంత్రి సీతక్క పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధిలో కనీస వేతన రూ.300 ఎక్కడ రావటం లేదని, కూలీలకు వసతులు సౌకర్యాలు ఎక్కడ ఉండటం లేదన్నారు. పెండింగ్ బిల్లులు రాక కూలీలు పెరిగిన ధరలను మోయలేక పోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎలిశాల సుధాకర్, ఐలమ్మ, కవిత, లక్ష్మి, గాండ్ల వెంకన్న, భాగ్యమ్మ, సత్యం, దేన్నని శ్రీను, యాకయ్య, లలిత, వసంత, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-తొర్రూరు



ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం అని, భవిష్య తరాలను కాపాడుకుందాం అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గణేష్ ఆనంద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వకొలను ప్రవీణ్ రాజు, ఉపాధ్యక్షులు శ్రీశైలం, న్యాయవాదులు బి.వెంకన్న, వి.ఐలోని, శ్రీను, సైదులు, వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బాణసంచా కాలుస్తూ గాయాలు...

- పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపొందిన సందర్భంగా మంగళవారం రాత్రి డోర్నకల్‌లో కాంగ్రెస్ అభిమాని టపాసులు కాలుస్తూ అకస్మాత్తుగా చేతి మీద పడడంతో చేతికి గాయమైంది. అతని వెంటనే ఖమ్మం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారం ఖమ్మం ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లి గాయపడిన బాలుడు వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పార్టీ కోసం పని చేయాలి కానీ, ప్రాణాలు పోయేదాకా కొని తెచ్చుకోవద్దని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యంగా వారికి భరోసా కల్పించారు.

మహర్షి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు సూర్యప్రకాష్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ ఆదేశాలను బేకతారు చేస్తూ మహర్షి పాఠశాలలో యధేచ్ఛగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, టై బెల్ట్, యూనిఫామ్స్ అమ్ముతూ తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం మానుకోట మహర్షి పాఠశాలలో సందర్శించి మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మకూడాదని చెప్పిన ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్న మహర్షి స్కూల్ యాజమాన్యంను ప్రశ్నిస్తే... మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం తక్షణమేస్పందించి ప్రైవేట్ స్కూళ్లపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.ప్రైవేట్‌పాఠశాలల్లో పుస్తకాలు అమ్మకూడదని చెప్పిన ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్న మహర్షి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు.మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ పై విద్యాధికారులు స్పెషల్ రైడ్స్ చేయాలని, ప్రభుత్వ ఆదేశాలను బేకతారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులను సమీకరించి జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సింహాద్రి, రాజేష్, వినయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం రద్దు చేసే...
కుట్రలో భాగమే నిధులు తగ్గింపు

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య

నవతెలంగాణ-బయ్యారం



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో నిధులు తగ్గిస్తూ వస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య విమర్శించారు. ఈ నెల10న ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించబోయే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని కస్తూరినగర్, కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, పెరుగుతున్న ధరలకుఅనుగుణంగా రోజువారి కూలీ రూ.600 పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరంలో 100 రోజులు పని దినాలు పని కల్పించడం వల్ల కుటుంబంలో ఇద్దరు పని చేస్తే వెంటనే పని దినాలు పూర్తి అయిపోతున్న స్థితి ఉందని, దీనివల్ల సంవత్సరం కాలం పాటు ఎలా ఇల్లు గడుస్తుందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దినాలు 200 రోజులకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న తదితర సమస్యల పై అధికారులు స్పందించి తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 10న ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో జరిగే ఆందోళన కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోకాళ్ళ మురళీకృష్ణ, మండల కార్యదర్శి బానోత్ నరసింహ, నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తాం.. పోరాడుతాం...
హామీల కోసం ఉద్యమిస్తాం...

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్



పోరాటం బీఆర్ఎస్‌కు కొత్త కాదని పోరాటాలతోనే తెలంగాణ సాధించుకున్నామని గెలిస్తే పొంగిపోయేది లేదు... ఓడితే కొంగిపోయేది లేదని... కాంగ్రెస్ హామీల అమలు కోసం ప్రశ్నిస్తాం పోరాడుతామని బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులతో కవిత మాట్లాడారు. గత45 రోజులుగా పార్లమెంట్ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పోరాటమన్నది కొత్తకాదు గెలిస్తే పొంగిపోయేదిలేదు... ఓడిపోతే కృంగిపోయేది లేదు కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి వందనం చేస్తున్నామని వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటిలాగే కార్యకర్తలకు అండగా ఉంటుందని వారి తరుపున ప్రభుత్వంతో పోరాడుతుందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేదాకా ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం..! నిలదీస్తాం..!! ప్రజల పక్షాన నిలిచి కలబడుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్, భరత్ కుమార్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తేల శ్రీనివాస్, మంగళపల్లి కన్నా, అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన మంగళపల్లి కోడిగుడ్ల నిర్మల, మంగళపెల్లి పల్ల ఈరమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల చొప్పున బుధవారం జెడ్పి ఫ్లోర్ లీడర్, తొర్రూరు జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ అందజేశారు. కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 6వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, మంగళపల్లి స్వామి, రాయిశెట్టి ఉపేందర్, డిష్ యాకయ్య, ఎల్లయ్య, యువజన నాయకులు, యాకేందర్, రాజు, నాగరాజు, శ్రీకాంత్, మధు, రాజు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన అధినేత శ్రమకు ఫలితం ఏపీ ఎన్నికల ఫలితాలు : వెల్తూరి నగేష్

నవతెలంగాణ-తొర్రూరు రూరల్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 10 సంవత్సరాల శ్రమకు ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు వచ్చాయని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వెల్తూరి నగేష్ హర్షం వెలిబుచ్చారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 20 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లు గెలిచిన సందర్భంగా ఫలితాలు వెలువడిన రాత్రి మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పటాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెల్తూరి నగేష్ మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ పది సంవత్సరాల శ్రమ, కల మా అందరి కల నెరవేరిందని అన్నారు. జనసేన పార్టీ అభ్యర్థులను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలంగాణ జనసేన పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

టీచర్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

పీడీఎస్‌యూ నేతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మండలంలోని ఇస్లాపురం ప్రైమరీ టీచర్ నగేష్‌ను సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం కోసం సర్టిఫికెట్‌కై అప్లై చేసుకునే విద్యార్థులకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న నగేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నేత బానోత్ దేవేందర్‌పై అనుచిత వ్యాఖ్యలతో సమాధానం ఇచ్చిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెలలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

రోడ్డుపై వ్యర్థాలు.. దుర్వాసనతో ఇబ్బందులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని బెరడువానీ చెరువు కేసముద్రం, తొర్రూర్ రహదారి చెరువు కట్టపై వ్యాపార వ్యర్థాలు పారబోయడంతో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. మాంసం, హోటల్ తదితర వ్యాపార వ్యర్థాలతో ఆప్రాంతం కంపు కొడుతుంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వ్యర్థాలను వెంటనే శుభ్రం చేయించటంతో పాటు వ్యాపార వ్యర్థాలు బహిరంగ ప్రదేశాలలో వేయకుండా వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేస్తామని, తగిన చలానా విధించి చర్యలు తీసుకుంటామని గ్రామకార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలు

- ఎంఈఓ గుగులోతు రాము

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వపాఠశాలల్లోనే సకల సౌకర్యాలు అందుబాటులోఉంటాయని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం మండల నోడల్ ఆఫీసర్ రాందాస్‌తో కలిసి పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, ఏకరూప దుస్తుల తోపాటు మధ్యాహ్న భోజనం తదితర ఉచిత సౌకర్యాలను అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకై ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నదని, ఈ పనులు పాఠశాల ప్రారంభం నాటికి పూర్తవుతాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మండలంలోని ఎనిమిది హై స్కూల్‌లకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం పూర్తయిందని, నేడు ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్. ఉపేందర్, సిఆర్పిలు ఏ.భాస్కరరావు, బి.వీరస్వామి, బి.కవిత, జె.కవిత, ఐఆర్పి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-బయ్యారం



జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా పోరిక బలరాం నాయక్‌ను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ బానోత్ రాము నాయక్, మండల సీనియర్ నాయకులు తగిర సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ : మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం విజయం సాధించిన ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను బుధవారం మరిపెడ మండలానికి చెందిన కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు. డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను మట్టి కరిపించిన డోర్నకల్ నియోజకవర్గ ఓటర్లకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మరిపెడ పట్టణ నాయకులు గుండగాని వెంకన్న, మెంచు అశోక్, డోర్నకల్ నాయకులు నున్న వెంకట్‌రమణ, అలవాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజార్టీ ఇచ్చిన ఓటర్ మహాశయులకు మహబూబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ కోఆర్డినేటర్, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ పోరిక బలరాం నాయక్ గెలుపుపై ఎన్నికల్లో కష్టపడ్డ ఇల్లందు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, అన్ని అనుబంధ సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, బలరాం నాయక్ అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ఓటర్ మహాశయులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు : గండు అజయ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఇనుగుర్తి టౌన్ యూత్ ప్రెసిడెంట్ గండు అజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఎన్నికల ఫలితాలపై బుధవారం వారు మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్ గెలుపుకు సహకరించి, కష్టపడిన పనిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, సహకరించిన మిత్రపక్షలు సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్), నాయకులు,కార్యకర్తలకు గెలుపుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

కావ్య గెలుపొందడం పట్ల హర్షం

నవతెలంగాణ-నెల్లికుదురు



వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా కడియం కావ్య గెలుపొందడం పట్ల విజయోత్సవ సభలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపినట్లు తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య మెజారిటీ ఓట్లతో గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగుల శ్రీనివాస్, నాయకులు జిలకర కృష్ణకర్, కడియం రాజు, రఫిక్, కడియం విశ్వకాంత్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బర్రెలు మృతి



నెల్లికుదురు : విద్యుత్ షాక్‌తో రెండు బర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని వస్రం తండాలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని వస్రం తండా గ్రామపంచాయతీ శివారు లాస్య తండాకు చెందిన రైతులు గుగులోతు లక్‌పతి, బానోతు లచ్చిరాంలకు చెందిన బర్రెలు మేతకు వెళ్లి మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ వైరు తాకి విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన బర్రెల విలువ రూ. 1,40,000 విలువ ఉంటుందని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నవతెలంగాణ 5

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో ఐదు మూగజీవాలు మృత్యువాత

నవతెలంగాణ-మహాదేవపూర్

విద్యుద్ఘాతంతో ఐదు మూగ జీవాలు మృత్యువాత పడిన సంఘటన మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దంపేట గ్రామానికి సంబంధించి 11 కేవీ లైన్ స్తంభం నుండి వచ్చే వైరు పశువుల పై పడటంతో గావిడి మల్లయ్యకు చెందిన ఆవు, తడండ్ల కిష్టయ్యకు చెందిన రెండు ఎద్దులు, దడండ్ల ఎర్రయ్యకు చెందిన ఆవు, గౌరవేణి కిష్టయ్యకు చెందిన ఎద్దు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. వ్యవసాయ పనులు మొదలు కావడంతో మేత కోసం వెళ్లినపశువులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మూగజీవాలు మృత్యువాతపడినట్టు బాధితర రైతులు ఆరోపిం చారు. సుమారు రూ.2 లక్షల విలువ ఉంటాయని, నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... గాలి దుమారాలకు విద్యుత్ తీగలు పడిపోయిన పట్టించుకోవడంలేదని, ఫోన్ చేస్తే పశువులు వదిలిపెట్టొద్దని కట్టేసుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపిం చారు. బాధిత రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



గుత్తి కోయ పిల్లలకు ఆరోగ్య సేవలందించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

గుత్తికోయ ప్రాంత పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. గుత్తి కోయ ప్రాంతాలలో రక్తహీనత, పౌష్టిక ఆహారా లోపంతో బాధపడే చిన్నారులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులు పంట పొలాల్లో సోలార్ ప్యానల్స్ వినియోగించడం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులకు సోలార్ ప్యానల్స్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో, వాటి ద్వారా వచ్చే ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, మైనారిటీ సంక్షేమ అధికారి ప్రేమలత, టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ రీజనల్ మేనేజర్ భగీరథ గోప్, ఏరియా మేనేజర్ వెంకట్రావు మంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఏపీఎం ఇమామ్‌కు సన్మానం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇన్‌చార్జి ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆర్ఎంపీ డాక్టర్ ఇమామ్‌ను బుధవారం గణపురం మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగొట్టి రాములు, జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీలు విద్యాసాగర్, కూతురు రమణ, దౌడు రమేష్, అజ్మత్, ధనంజయ, సంధ్య, కర్రు రఘుపతి, శశిధర్, శివ, అంజి, ప్రభాకర్, అన్వర్, శ్రీధర్, నగేష్, శంకర్, శ్రీను, యాకూబ్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

120 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ ప్రధాన రహదారిపై బుధవారం అక్రమంగా తరలిస్తున్న 120 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. చిట్యాల మండలం జూకల్లు గ్రామానికి చెందిన మాదాసు వంశీకృష్ణ డీసీఎం వాహనంలో పీడీఎస్ బియ్యాన్ని భూపాలపల్లి వైపు తీసుకెళ్తున్నాడు. అనుమానం వచ్చి తనిఖీ చేయగా రేషన్ బియ్యం ఉన్నట్లు గమనించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు, డీసీఎం డ్రైవర్ కావాటి రాజు, వంశీకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు 14 మంది ఎంపిక

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 3న జాకారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించారు. ఏటూరునాగారం క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 14మంది వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఏటూరునాగారం స్పోర్ట్స్ కోచ్ కుమారస్వామి తెలిపారు. ఈ క్రీడాకారులు ఈనెల 6, 7వ తేదీల్లో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని కోచ్ కుమారస్వామి తెలిపారు.



'మానవ మనుగడకు చెట్లే జీవనాధారం'



మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

హైదారాబాద్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లు, మానవాళికి, మనిషి మనుగడకు జీవనాధారం అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడం, వాటిని సంరక్షించడం చేయాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. చెట్టును మనం కాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతుంది మానవ జాతి మనుగడకు తొలి మెట్టు చెట్టు అన్నారు. అందరూ భాధ్యత తీసుకొని పరిసరాల చుట్టూ పని చేసే కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పూనుకోవాలని మంత్రి అన్నారు.

10 మొక్కలు నాటిన ఉపాధ్యాయ దంపతులు

ములుగు :

ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఇదే రోజు పెళ్లి రోజు సందర్భంగా బుధవారం బరిగలపల్లి ఎంపీపీస్ ఉపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న, రాజకుమారి



దంపతులు 10 రకాల పండ్ల, పూల మొక్కలు గట్టమ్మ జిల్లా గ్రంధాలయం ములుగు కేంద్రం లో బుధవారం నాటారు. కరోనా కాలం నుండి 10 మొక్కలు నాటుతున్నామని వారు అన్నారు. శుభ కార్యక్రమాలప్పుడు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని కోరారు. గ్రంధాలయం సిబ్బంది దూడబోయిన సురేష్, పాఠకులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ

ఏటూరునాగారం ఐటిడిఏ : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అటవీశాఖ డివిజన్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం సౌత్, నార్త్ రేంజ్ ఫారెస్ట్ అధికారులు అబ్దుల్ రెహమాన్, బాలరాజు మాట్లాడుతూ ప్రజలు అడవులను కాపాడాలని అన్నారు. డీఫైఆర్ఓలు, ఎఫ్బిఓలు, బేస్ క్యాంప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పర్యా వరణాన్ని పరిరక్షించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూమిపై మానవ మనుగడ సజావుగా సాగాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలని జయశంకర్ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు అన్నారు. బుధ వారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా మీదుగా పర్యావరణ అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రజలంతా విరి విగా మొక్కలు నాటి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో మొ క్కలు నాటారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియే షన్ అధ్యక్షులు కూనూరి సురేష్, ప్రధాన కార్య దర్శి బల్ల మహేందర్, పోక్సో కోర్టు స్పెషల్ పీపీ విష్ణు వర్ధన్‌రావు, అడిషనల్ పిపి రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి : ఎంపీడీఓ

మల్హర్‌రావు : పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ విరివిగా మొక్కలు నాటాలని ఎంపీడీఓ శ్యాం సుందర్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో అమత్ సరోవర్ ట్యాంకు వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉపాధి హామీ ఏపీఓ హరీష్ చేపట్టారు. పర్యావరణ అనుకూల జీవితం పట్ల ప్రతిజ్ఞను చేయించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
డీఆర్డీఓ నరేష్, అదనపు డీఆర్డీఓ వసుమతి

గణపురం : మానవాళి పరిరక్షణను కాపాడేందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని డీఆర్డీఓ నరేష్, అదనపు డీఆర్డీఓ వసుమతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని మైలారం గ్రామం లోని అమత్ సరోవర్‌లో మొక్కలు నా టారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పర్యావరణ అనుకూల జీవితం పట్ల ప్రతిజ్ఞను చేయించారు. ఎంపీడీఓ భాస్కర్ ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి నవీన్, టీఏలు శ్రావణ్ కుమార్, నవ్య రాజశ్రీ, ఎఫ్ఏలు శారద పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనా ర్యాలీ

మొగుళ్ళపల్లి : మండలంలోని మొట్లపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్ ఎన్‌సీసీ విద్యార్థులతో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కాల్నల్ అజయ్ నందన్ కందూరి, పరిపాలన అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సోనరే ఆదేశాల మేరకు ఎన్సీసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కుమారస్వా మి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. ఉపాధ్యాయులు సదానందం, రవి ప్రసాద్, కార్యదర్శి సుజాత, రాజాక్, ఆదిత్య, గ్రామస్తులు, నరహరి వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నారసంచులు వాడాలి : ఏరియా జీఎం







కోల్ బెల్ట్: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నారసంచులను వాడాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కేటీకే ఓసీ-2 లో జీఎం హబీబ్ హుస్సేన్ మొక్కలు నాటారు. ఎస్ఓటు జీఎం కవీంద్ర, ఏజీఎం ఎస్ జ్యోతి, ఏఎస్ఓ జీఎల్ ప్రసాద్, డీజీఎం(సివిల్) రవికుమార్, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, ఫైనాన్స్ మేనేజర్ సిజె సురేఖ, ఎన్విరాన్మెంటల్ అధికారి పోషమల్లు, డీవై పీఎంలు క్రాంతికుమార్, శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







కూలీలకు అవగాహన

మహాదేవపూర్ :ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం మహదేవపూర్‌లోని అమృత్ సరోవర్ చెరువు వద్ద ప్లాస్టిక్, చెత్త తీసివేసి పర్యావరణ పరిరక్షణపై కూలీలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయిం చి మొక్కలు నాటారు. మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఉపాధి హామీ అసిస్టెంట్ ఇంజినీర్ జై శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక, మేట్లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

మహాదేవపూర్ : మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని లైఫ్ సైన్స్ అండ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు అందించాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి పట్టణ పరిధి కృష్ణకాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఆయన మాట్లాడారు. మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నీటి కొరత సరఫరాకు బోర్లు, పైపులైన్స్ ఏర్పాటు తదితన సదుపాయాల కల్పనకు అంచనా నివేదికలు అందజేయాలని సంబంధిత ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. మౌలిక వసతుల గురించి జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కళాశాలల్లో చదివే బాలురు, బాలికల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 5 జూనియర్ కళాశాలలు ఉండగా అన్ని కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన మరమ్మతులు, జూనియర్ కళాశాల్లో త్వరలోనే పనులను చేపడుతామని అందుకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. జూన్ 10 నుండి 12 వరకు కళాశాలలు పునర్ ప్రారంభం కానున్నాయని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. కాటారం, మహాదేవ్‌పూర్, తాడిచర్ల, భూపాలపల్లి, చిట్యాల మండ జూనియర్ కళాశాలల్లో



చదువుకునే వారి సంఖ్య పెరిగేలా చొరవ చూపాలని అన్నారు. కళాశాలల్లోని డే స్కాలర్స్ ఉండి చదవడానికి ఆసక్తి లేని వారికోసం ఆయా కాలేజీ పరిసల ప్రాంతాల్లోని ఏదైనా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి హాస్టల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ అధికారి దేవరాజం, 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు ఇవ్వాలి

మల్హర్‌రావు/మహాదేవపూర్ : ప్రభుత్వ అభివృద్ధి పనులకు, నిర్మాణాలకు ఇసుక తరలింపు అనుమతులు ఇవ్వాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మండల అధికారులను ఆదేశించారు. బుధవారం కాటారం మండలం లోని విలాసాగర్ గ్రామ సమీపంలోని మానేరు నది ఇసుక రీచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాటారం మండలంలోని పలు ప్రభుత్వ అభివృద్ధి పనుల రీత్యా ఇసుక రవాణా కోసం విలాసాగర్ గ్రామ సమీపంలోని మానేరు నది నుండి ఇసుక రవాణాకు అవకాశం ఇవ్వాలన్నారు. 5 హెక్టార్లకు గాను నీటి సామర్థ్యాన్ని పరిశీలించి నివేదికలు అందచేయాలని భూ గర్భ జలవనరులశాఖ అధికారిని ఆదేశించారు. ఇందుకు గాను మొత్తం 12.5 ఎకరాలకు ఒక బౌండరీని ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఏదైనా కాంట్రాక్ట్ పనులకు గాని ఇతరత్రా ప్రయివేట్ నిర్మాణాలకు గానీ ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చినా, అక్రమంగా ఇసుక రవాణా చేసినా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు, ఈసీలను సిద్ధం చేసి త్వరితగతిన నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి జయరాజు, భూ గర్భ జలవనరుల అధికారి శ్రీనివాసరావు, కాటారం తహసిల్దార్ నాగరాజు, ఇరిగేషన్ ఏఈలు పాల్గొన్నారు.



సరిహద్దు అటవీ ప్రాంతంలో కూంబింగ్

అంబులెన్స్‌తో సహా, వాహనాల నిలుపుదల
భయాందోళనలో దామరతోగు గ్రామ ప్రజలు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల పరిధి దామరతోగు గ్రామ సమీపం లోని చెర్లగుట్ట అటవీ ప్రాంతం లో బుధవారం సెంట్రల్ పోలీస్ బలగాలు ముమ్మరంగా కూబింగ్ నిర్వహిస్తున్నారు. అటవీ ప్రాంతానికి ఒక్కసారిగా రెండు డిసియం వాహనాలు, ఒక కారు, బొలేరో వాహనాలు, అంబులెన్స్ రావటంతో సరిహద్దు గ్రామాల ప్రజలైన వీరాపూర్, రంగాపూర్, బీరెల్లి, దామరతోగు, సాయినిపెళి గ్రామాల ప్రజలతో పాటు, అటువైపు వెళ్ళే ప్రయణీకులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఎప్పుడు రాని వాహనాలలో అ గ్రామనికి పోలీసులు రావడంతో ఆ గుట్ట వద్ద ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. తాడ్వాయి పోలీస్ అధికారులను వివరణ కోరగా అది తమ పరిధి కాదని, తమకు సమాచారం తెలియదని తెలిపారు. కొందరు మీడియా మిత్రులు సంఘటన ప్రాంతానికి వెల్లగా ఒక పోలీస్ అధికారి తాము సెంట్రల్ పోలీస్ కూబింగ్ నిర్వహిస్తున్నామని, ఫోటోలు తీయరాదని, అవసరమైతే ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తామని అన్నారు. ఆ గుట్ట ప్రాంతంలో 108 వాహనం ఉండడంతో ఏం జరిగిందో, ఈ పోలీస్ అధికారికి తీవ్ర గాయాలయ్యాయి ? తెలియక, ఇంకెవరికన్న తీవ్ర గాయాలయ్యాయా ? అనే అనుమానం తలెత్తుతోంది. ఏది ఏమైనప్పటికీ, ఏ సమయంలో ఏం జరుగుతుందోనని పరిసర ప్రాంతాల ఆదివాసి గుడాల ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా నిరసన

నవతెలంగాణ-వాజేడు

ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండల పరిధి కొంగల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పెట్టిన మందు పాత్ర పేలి ఇల్లందుల యేసు మతి చెందిన విషయం విధితమే. బాధిత కుటుంబానికి మద్దతుగా బుధవారం వాజేడు వెంకటాపురం మండలాల నుండి ప్రజలు కదిలి వచ్చి మావోయిస్టులకు వ్యతిరేకంగా జగన్నాధపురం గ్రామంలో వై జంక్షన్ నుండి హనుమాన్ సెంటర్ వరకు 4000 మందితో భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. ప్రజల కోసం పోరాటాలు చేసే మావోయిస్టులు నేడు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఆదివాసి నిరుపేద బిడ్డలు అడవికి వెళ్లి ప్రకతి సహజసిద్ధమైన అటవీ సంపదను సేకరిస్తూ ఉంటారు. అలాగే ఆవులు మేకలు మేపటం కోసం అటవీ ప్రాంతానికి నిత్యం వెళుంటారని, మందు పాత్రలు అమర్చితే అమాయక ఆదివాసి గిరిజనేతర నిరుపేదలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యేసు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మేధావులతో... మేధోమధనం

- సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు

లింగమల్ల శంకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 9న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కాలేజీ వద్ద టిచర్స్ కాలనిలో నిర్వహించే మేధావులతో.. మేధోమధనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్-542 వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ పిలుపునిచ్చారు. బుధ వారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్‌లో ఏవైయూ కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య హాజరై సంబంధిత ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగమల్ల దంపతులు మాట్లాడారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం,మహనీయుల ఆశయ సాధన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సొసైటీ పరిధి



అన్ని శాఖల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈడబ్ల్యూఎస్ కాళేశ్వరం జోనల్ కార్యదర్శి రావుల మొగిలి, జిల్లా కార్యదర్శి కేశారపు సురేందర్,ఏఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాటారం డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత,ఏఎస్ యూ కాళేశ్వరం జోనల్ కార్యదర్శి బండి రణదీర్ రావు, ఏవైయూ జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్,రాజమ్మ,సభ్యులు పాల్గొన్నారు.

బీసీజీ టీకాపై అధ్యయనం : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భూపాలపల్లి

పెద్దలలో టీ బీ నివారణకు బీసీజీ టీకాపై అధ్యయనం జరుగుతున్నట్టు జయశంకర్ భూపాలపల్లి డీఎంహెచ్ఓ మధుసూదన్ తెలిపారు.బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో అడల్ట్ టీబి వ్యాక్సినేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2025నాటికి మన దేశంలో క్షయను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు 18సంవత్సరాలు పైబడిన వారందరికీ క్షయవ్యాధి నివారణ టీకాలు వేయాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. 18సంవత్సరాలు పై బడిన వ్యక్తులు, గత 5సంవత్సరాల్లో క్షయ బారిన పడిన వారు, వారి కుటుంబ సభ్యులు, పొగ తాగిన వారు, 60సంవత్సరాలకుపై బడిన వారు, హెచ్ ఐ వీ, మధు మేహ వ్యాధి గ్రస్తులు, శారీరకంగా, బలహీనంగా ఉన్న వారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులని చెప్పారు. ఈ టీకాల ద్వారా ఎలాంటి దుష్ఫలితాలు ఉండవన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఈ టీకాను మొదటగా రంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నారన్నారు. బీసీజీ



వ్యాక్సిన్ అధ్యయన కార్యక్రమం(పైలట్ ప్రాజెక్ట్) కోసం తెలంగాణ రాష్ట్రంలో 17 జిల్లాలని ఎంపిక చేయగా అందులో భూపాలపల్లి జిల్లా ఒకటన్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం పీహెచ్‌సీ, బస్తీ దవాఖాన,పల్లె దవాఖాన వైద్యులకు,సూపర్ వైజర్ లకు శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుహెచ్ఓ కన్సల్టెంట్ ఎస్ఈపిటి డాక్టర్ గణ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ బిందు భార్గవి స్టేట్ ఎస్ఈపీటీ పీఓ డాక్టర్ పనిందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, పీఓ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్, ఎంఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం జూన్ 06, 2024 www.navatelangana.com

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ ఎన్నిక



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్‌లోని రామాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండలశాఖ అధ్యక్షులుగా అడుప రాజయ్య(విశ్రాంత మండల విద్యాధికారి), ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ విక్రమ్‌సింగ్, కోశాధికారిగా ఆరేందల అంకన్న, గౌరవ అధ్యక్షులుగా సిరిపురం రాజేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా వెలగల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్నీరు అంకమ్మ, మహాదేవపూర్ ఉపాధ్యక్షురాలుగా గొట్టేముక్కుల లక్ష్మీ, సంయుక్త కార్యదర్శిగా బికినూరి లక్ష్మణరావు, సూరారం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గందెసిరి రామన్న, కాళేశ్వరం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎర్రబెల్లి శకుంతలమ్మ, అంబటిపల్లి ఆర్గనైజింగ్ సెక్రటరీగా కుర్షీద్మెమద్, పబ్లిసిటీ కార్యదర్శిగా మెరుగు వెంకటితోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులంతా అధ్యక్షులుగా ఎన్నికైన అడుపయ్య రాజయ్యను ఘనంగా సన్మానించారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

ఎస్సై గోదరి రవికుమార్



నవతెలంగాణ-మంగపేట

ప్రజలు మావోయిస్టులకు సహకరించొద్దని ఎస్సై గోదరి రవికుమార్ సూచించారు. బుధవారం మండలంలోని కమలాపురం గ్రామంతో పాటు పలు గ్రామాల ప్రధాన కూడళ్లలో నిషేధిత సీపీఐ మావోయిస్టు దళ సభ్యులకు సంబంధించిన ముఖ చిత్రాలతో కూడిన వాల్ పోస్టర్లను అంటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి, తరానికి పనికిరాని పాత సిద్ధాంతాలతో అభివద్ధికి ఆటంకంగా మారి అమాయకుల మరణాలకు కారణమవుతున్నారని అన్నారు. ఎవరైనా మావోయిస్టులు కనబడినా వారికి సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాల జాతర



నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామంలో బుధవారం ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కుల పెద్దమనుషులు మాల రవి, నిరటి రమేష్, మల్లవేణి సారంగం, అచ్చునురి రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతర నిర్వహించారు. అచ్చునురి స్వామి కుటుంబ నుండి బోనం తీ సుకొచ్చారు. జాతరకు మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామిముదిరాజ్ హాజరై మాట్లాడారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లవేణి రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాల రమేష్, మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, జిల్లా నాయకులు మాల భద్రయ్య, గుళ్ల రాజ్‌కుమార్, మల్లవేణి వేణు, రాజ్ కుమార్, ముదిరాజ్ కుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆదివాసి రైతుకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ -తాడ్వాయి

వ్యవసాయ క్షేత్రంలో పిడుగుపాటుకు గురైన ఆదివాసి రైతుకు తీవ్ర గాయాల పాలైన ఘటన తాడ్వాయి మండలం లోని నర్సాపూర్(పిఏ) గ్రామంలో బుధవారం చోటుచేసు కుం ది. స్థానికులు, బాధితుడి బంధువుల కథనం ప్రకారం.. నర్సాపూర్(పిఏ)కు చెందిన రైతు నాలి సాంబయ్య పత్తి దంటు నరకడానికి చేను వద్దకు భార్యతో కలిసి వెళ్ళాడు. ఉన్నట్టుండి వర్షంతోపాటు పిడుగు పడగా ప్రమాదవశాత్తు సంబయ్యపై పిడుగు పడి తీవ్ర గాయాలయ్యాయి. అతని భార్య సుజాత గమనించి సీపీఆర్ చేయగా స్పృహ రాగానే గ్రామస్తుల సహకారంతో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిం చారు. ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి అతనిని తరలించారు.


లెక్కల్లోనే మొక్కలు ?

- ఏటా రూ.లక్షల వ్యయం
- హరితహారం మొక్కలు కనిపించని వైనం
- ప్రారంభమైన 10వ విడత హరితహారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెలను సుందరికరణ చేస్తాం, హరితహారంలో నాటిన మొక్కలతో పచ్చదనం ఒట్టిపట్టేలా చేస్తామన్న ప్రజాప్రతినిధుల, అధికారుల మాటలు ఆచరణలో మాత్రం అ7మలు కావడం లేదు. ఏటా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అంతంగానే ఉంటోంది.

మల్హర్‌రావు మండలం తాడిచెర్ల, శాత్రజ్ పల్లి, పెద్దతూండ్ల, మల్లారం,కొయ్యూర్, రుద్రారం, వళ్లెంకుంట, కొండంపేట, ఎడ్లపల్లితోపాటు అన్ని గ్రామాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలకు ఎలాంటి సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో కొద్ది కాలానికే అవి కనుమరుగైపోతున్నాయి. అధికారుల కాగితాల లెక్కల్లో వందశాతం లక్ష్యం సాధించామని చెబుతూ బిల్లులు మాత్రం పక్కాగా పెడుతున్నారు. కానీ నాటిన చోట మొక్కలు కనిపించడం లేదు. గతంలో నాటిన చోట మళ్ళీ హరితహారం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో మొక్కలు కనుమరుగైయ్యాయి. తాడిచెర్ల, శాత్రజ్‌పల్లి వంటి గ్రామాల్లో కంచెలు ఏర్పాటు చేసిన కంచెలతోపాటు మొక్కలు మాయమవడం గమనార్హం.ఇంకోన్ని చోట్ల ప్లాస్టిక్ కవర్లు తీయకుండానే గుంతల్లో నిర్లక్ష్యంగా నాటడం మరో విశేషం. ఇంకొన్ని గ్రామాల్లో పెరిగిన కాసన్ని మొక్కలు ముగజీవాలు బహిరంగంగా ముడుతున్నాయి. మరికొన్ని మొక్కలు నాటకుండా రోడ్ల ప్రక్కన పడవేసిన పరిస్థితి. మొత్తంగా మండలంలో నాటిన మొక్కలు కనీసం 20శాతం వక్షాలుగా మారిన దాఖలాలు లేవు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అధికారుల, పాలకవర్గాల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో అడవుల్లో నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టడంతో కొంత మేర వృక్షాలుగా మారుతున్నాయి.



మండలంలో పరిస్థితి ఇలా....

2021-22, 2022-23లో 1లక్ష 80 వేల మొక్కలు ఉపాధిహామీ ద్వారా నర్సరీల్లో మొక్కలు పెంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో,వసతి గృహాల్లో, ఖాళీ స్థలాల్లో ఉపాధిహామీ కూలీలతో వివిధ రకాల మొక్కలు నాటారు. వాటి సంరక్షణ చర్యలకు మొక్కల చెట్టు ప్లాస్టిక్ కంచెలు సైతం ఏర్పాటు చేశారు. కానీ ఇపుడు పరిశీలిస్తే కనీసం 10 శాతం మొక్కలతోపాటు కంచెలు కూడా కనిపించడం లేదు. ఉపాధీ హామీలో మొక్కలు నాటడానికి వచ్చిన కూలీలకు సైతం కూలి డబ్బులు ఇవ్వలేదనే విమర్శలున్నాయి. బుధవారం మాత్రం 10వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ 10వ విడత హరితహారంలో మండల వ్యాప్తంగా 92వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా 15 నర్సరీల్లో మొక్కలు పెంచారు. కనీసం ఈ సారైనా నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపడతారా ? లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

మండలంలో 15 గ్రామాల్లో 15 నర్సరీలు పెంచాం, మొత్తం 10వ విడత హరితహారంలో 92 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకు వెళుతూ ప్రత్యేకంగా ప్రణాళికలతో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాం. నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపడుతాం.

-హరీష్, ఈజీఎస్ ఏపీఓ

ఎన్నికల సామాగ్రికి భద్రత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా పరిధిలో గల ములుగు అసెంబ్లీ నియోజకవర్గం చెందిన మహబూబాబాద్ నుండి కౌంటింగ్ ముగిసిన అనంతరం తిరిగి వచ్చిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో పాటు ఎన్నికల సంబంధ పేపర్‌లు (సామాగ్రి)ని పరిశీలించారు. కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్‌లో భద్రత పరచి, సీల్ వేసి భద్రత కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల మెటీరియల్‌ను 45 రోజుల పాటు ఎన్నికల పిటిషన్ గడువు ముగిసే వరకు పటిష్ట భద్రతలో, నిత్యం పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సంబంధిత ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెరుగైన వసతులు కల్పించాలి : ఏఐఎస్ఎఫ్

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జోసెఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వ కళాశాలలో మెరుగైన వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ కోరారు. బుధవారం ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి దేవరాజంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టి, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేసి, ఇంటర్ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్ర్యమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కాసారబోయిన సిద్ధు, ఇంధరపు అరవింద్, మాతంగి దిలీప్, భగవాన్, లావణ్య , వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.





ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి లోని 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం అందిస్తున్నారు. బుధవారం 91వ రోజుకు ఉచిత భోజనం కార్యక్రమం కొనసాగింది. ప్రతిరోజు సుమారు 250 మందికి పైగా ఉచిత భోజనం పెడుతున్నట్టు చైర్మన్ అ యిలి మారుతి తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి నిరుపేద రోగులు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు.

7న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



నవతెలంగాణ-దామెర

వరంగల్లో జులై 7న నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ క వాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దెల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారము దామెర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దామెర మండల ఇన్చార్జి గోవిందు రవికుమార్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన సుకుమార్ మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడంతో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగల చిరకాల వాంఛ ఆకాంక్షను నెరవేరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మాదిగలు జులై 7న జరగనున్న కవాతును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరిమళ పాల్ మాదిగ, గోవింద్ కర్ణాకర్ మాదిగ, గోవిందు అభిలాష్ మాదిగ, దామెర రాజు మాదిగ, దండు టిల్లు మాదిగ, శిలువేరు రవి మాదిగ, దామెర కొమురయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు





హనుమకొండ చౌరస్తా : బాలసముద్రంలోని హనుమకొండ బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో టీజీపి రాష్ట్ర అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మొక్కను పార్టీ కార్యాలయంలో నాటడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూడా మాజీ చైర్మన్ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి మొక్కలు ఎంతో అవసర మని,ఇంటికొక మొక్క నాటి ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.కాలుష్య బారి నుండి కాపాడుకోవడానికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ హరితహారం పేరుతో కొన్ని కోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుతల సారంగపాణి, కేశవరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,చాగంటి రమేష్,రవీందర్, దామోదర్ రెడ్డి, బొల్లు రవి,ఖలీల్, శ్రీనివాస్, వెంకన్న,శ్రావణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎక్సైజ్ సీఐ తాతాజీ , ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని కాట్రపల్లి, ప్రగతి సింగారం గ్రామాల్లో బుధవారం వన సంరక్షణ సమితి, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదాల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన డేన్స్ ఫారెస్ట్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 200 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సిఐ తాతాజీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు రైతాంగం ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు సంఘం ఫియు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి, వన సంరక్షణ సమితి సమితి ఫారెస్ట్ అధికారులు రతన్లాల్, ప్రవీణ్, క్షేత్ర సిబ్బంది కుక్కల కల్పన, భానుమతి, ఎస్కె.గౌస్, పోతు సునీల్, పన్నాటి రాంబాబు, అంగన్వాడీ టీచర్లు పద్మజ, శ్రీలత, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని కొకొండ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా మొక్కలు నాటి, గ్రామస్తులకు ఎంపీడీవో శ్రీనివాస్ ప్లాస్టిక్ నివార ణపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిర క్షణ మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అలాగే ప్లాస్టిక్ వాడకా న్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ గ్రామస్తుల అందరిచే పర్యావరణ పరిరక్షణకు అందరం భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈసి రంజిత్ కుమార్ , టిఏ స్వప్న , పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి, కారోబార్ శంకర్, గ్రామ ప్రజలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపురం : విరివిగా చెట్లు నాటుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజలందరూ పర్యావరణ రక్షణకై కృషి చేస్తేనే పర్యావరణాన్ని పరిరక్షించుకుంటా మని ఎంపీడీవో ఈగల భారతి అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం ప్రపం చ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేసిన ర్యాలీలలో వారు పాల్గొన్నారు. మానవ మ నుగడ సాధించి ముందుకు నడవాలంటే పర్యావరణం చాలా ముఖ్యమని, మండల ప్రజలు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడి విరివిగా చెట్లు నాటుతూ పర్యావరణాన్ని రక్షించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పసరగొండ రవి, పంచాయతీ కా ర్యదర్శులు అనిత, రజిత, శ్యామల, ఉష, దివ్య, రాంబాబు, హైమా, వరుణ్, అబేద బేగం, స్రవంతి, సుప్రజ, బాలు, సుధాకర్, యుగేందర్, హుస్సేన్, జనార్ధన్, చేరాలు, సురేష్‌లతోపాటుఆశ కార్యకర్తలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

నెక్కొండ : భూమి మీద సమస్త జీవరాశులకు ఆధారమైన పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే సమస్త జీవకోటి మానుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ప ర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండ లంలోని రెడ్లవాడ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమత్ సరోవర్ లో చేపట్టిన చెరువు కట్టపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం అరికడుతామంటూ గ్రామస్తులతో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేశా రు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జాకబ్, ఈసీ రజిత, యాకాంతం, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పర్వతగిరి : ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఎం పీడీఓ శంకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం మహిళా సంఘాలతో ,ఉపాధి కూలీలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడం, మన దైనందిన జీవితంలో జరిగే కార్యక్రమాలలో ప్లాస్టిక్ వస్తువులను బదులుగా జూట్ బ్యాగులు,స్టీల్ వస్తువులను, క్లాత్ బ్యాగ్లను వాడడం, చెట్లను పెంచడం,నీటి సంరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండల పరిషత్ కార్యలయ అవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం లో పంచాయతీ కార్యదర్శి సాల్లూరి ర ఘు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్య, అంగన్వాడీ సిబ్బం ది,ఆశకార్యకర్తలు, ఎఫ్ఏ లింగమూర్తి, జీపీసిబ్బంది కరుణాకర్ పాల్గొన్నారు.









పర్యావరణ కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలి

అందరూ పర్యావరణ కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజ్వల్ పీ యు మేనేజర్ హిమ వర్షిణి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పర్వతగిరి, రంజాతండాలలోప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు వెంకన్న, స్కైలాబ్ బాబు, శ్రీనివాసు, సుజాత, వేణు,రాజు,యాకయ్య ,బద్రు మౌనిక, వెంకటలక్ష్మి, కోమల, మమత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబుకు టీడీపీ నేతల అభినందనలు



నవతెలంగాణ-సుబేదారి

ఏపిలో ఘన విజయాన్ని సాధించిన చంద్రబాబు నాయు డు కు వరంగల్ పార్లమెంట రీ అధ్యక్షుడు అ ర్షణపల్లి వి ద్యాసాగర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ జాతీయ అ ధ్యక్షులు నారా చంద్రబాబు నా యుడు అనుభవం ఏపీ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ టీడీపీ కార్యాలయంలోఘనంగా సంబరాలు నిర్వహించారు. వేడుక ల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ పార్లమెంటరీ అధ్యక్షులు అర్శణపల్లి విద్యా సాగర్‌రావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ చంద్రబాబు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసి లక్షలాది ఉద్యోగాలు కల్పించారు. సాగునీటి రం గాన్ని తెలంగాణలో అభివృద్ధి చేశారన్నారు. వందలాది ఇంజనీరింగ్ కాలేజీలు ఫా ర్మసీ, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కల మాల మహేందర్, కార్యదర్శి శేషాద్రి, పార్లమెంట్ నాయకులు జవాజీ నరేందర్, సరస్వతి, కళావతి, పుష్ప, రవి, శ్రీనివాస్, జైభూ,అనిత, నిహారికలు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : ఏపీలో టీడీపీ అపూర్వమైన విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారాచంద్రబాబు నాయుడు వరంగల్ పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ గట్టు ప్రసాద్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య అభినందనలు తెలిపారు.



హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏకపక్షంగా టీడీపీకి అపూర్వమైన విజయాన్ని అందించినందుకు ఆంధ్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కిరాల జనార్ధన్ రావు, తెలుగు వెంకటేశ్వర్లు, పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, భైరపాక ప్రభాకర్, కందుకూరి చంద్ర మోహన్, వెలగందల రవీందర్ గుప్తా, పోతరాజు అనిల్, నీలం పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.